తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


ఏప్రిల్-2021
వెల: రూ.20




**స్పెషల్ ఓపెనింగ్**
ఎల్బీశ్రీరాం ఫన్ ప్రశ్నలకు
సుదర్శన్ షడ్రుచుల సమాధానాలు
ఉగాది స్పెషల్


**విజయవాడలో**
**వందకు మించి కార్టూన్ల ప్రదర్శన**


**తోపల్లి ఆనంద్ కార్టూన్లు**
**అనుబంధ పుస్తకం**





నేను వంకాయ ఫ్రై చెయ్యను
గుత్తొంకాయ కూరో
వొండుతా... దిక్కున్న
చోట చెప్పుకో ఫో..!!
తెగింపు
డైలీ సీరియల్


డైకి పనికిరాడ్ని
బోన్ సూప్ చెయ్యి!!


పువ్వుల్లేనప్పుడు పెట్టకపోతే
దోషమేం అనుకోకు.. నిజానికి
కాలీఫ్లవర్ అసలు పువ్వేకాదు!!


డార్విన్ పరిణామాల సంగతొదిలెయ్..
ముందయితే మా యావిడ్ని చెడామడా
తిట్టేసిన మాటయితే వాస్తవము కదా!?!


ఊఁ.. అయితే నేను
లేవక తప్పదంటావ్..
ఖర్మరా బాబూ...!!

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


సంపాదకులు: రాము.పి

ఏప్రిల్-2021

19వ సంవత్సరం ✦ 202 వ సంచిక



*Publisher& Editor*- Ramu.P

*Full Pillar*- Bnim

*Well Wishers:*

Tanikella Bharani

Dr.Sudarsan

K.V.V.Satyanarayana

Mallik, Sanku

*D.T.P*

P. Ramalakshmi, 9440304993

*Perpetuals*

A.Dayakar, Ramakrishna,

Lepakshi, Bannu, Krishna

Bachi,Nagisetty, Nagraj, Venkat




ముఖచిత్రం: కీర్తిసురేష్

కార్టూన్: గోపాలకృష్ణ

సంవత్సర చందా

రూ.300/-

2 సంవత్సరాల చందా

రూ.500/-

(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా

రూ.5000/-లు


Editorial Office: **HASYANANDAM**

# 8-215/4, Near Ramalayam,

**Po:YERRABALEM-522 503,**

Mangalagiri Mandal, Guntur dist.

*Ph* : **9849630637**

email: **hasyanandam.mag@gmail.com**



**Hyderabad & Secunderabad Distributors:**

M.Panduranga, **Risingsun News Agency**

Abids, Hyderabad. Cell. 9666680857.


కోయ్...సానందంగా...



హాస్యానందం

అభిమానులకు...

ఆప్తులకు...

సన్నిహితులకు

శ్రీ ప్లవ నామ

నూతన సంవత్సర

శుభాకాంక్షలు



Ramu.P


**గమనిక:**

ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


Smile in every page Satisfaction in every smile

నవ్వుకు కారణం ఆనందం!

# ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...

## కథలు


| | | |
|---|---|---|
| వామ్మో... సినిమావోళ్లు! | బి.నర్సన్ | -40 |
| సిని మాలోకం | అభిమన్యు | -46 |
| అసలు సంగతి | రంగనాథ్ సుదర్శనం | -48 |




## సీరియల్స్




లక్కీఫెలో- జి.రవికిరణ్
12

ఇందు చందు-నవ్వులవిందు
కండ్లకుంట శరత్‌చంద్ర
36






## శీర్షికలు


| | | |
|---|---|---|
| శంకర్‌గారి రేఖాశీస్సులు | | -8 |
| ఈ నెల ప్రోత్సాహక బహుమతులు | | -9 |
| స్పెషల్ ఓపెనింగ్ | గుండు సుదర్శన్ | -10 |
| తర్కారావు కథలు | గంగాధర్ వడ్లమన్నాటి | -18 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -44 |
| మూగమనసులు | రఘు, వనజశ్రీ | -50 |




**కథలకు బొమ్మలు:** చైతన్య, దయాకర్, వెంకట్, వనజశ్రీ

### ఈ సంచికలో కార్టూనిస్టులు

- మల్లిక్
- ఉత్తమ్
- గోపాలకృష్ణ
- లేపాక్షి
- శేఖర్
- రామ్‌శేషు
- శర్మ
- అర్జున్
- ఎన్.పి.ఎస్.రావు
- తోపల్లి ఆనంద్
- పద్మ
- గుత్తుల శ్రీనివాసరావు
- టి.ఆర్.బాబు
- చక్రవర్తి
- భార్గ
- నూతి
- కందికట్ల
- ప్రసిద్ధ
- అరుణ్
- వనజశ్రీ
- నాగ్రాజ్
- వందన శ్రీనివాస్
- పెండేల
- డి.శంకర్
- భగవాన్
- అయ్యప్ప
- ఎమ్.ఎ.రవూఫ్
- కాజప్రసాద్
- శ్రీ
- గౌతమ్ & బొబ్బిలి
- రఘు
- శ్రీలోచన్
- సునీల్
- శ్రీధరబాబు

## ప్రత్యేకం




రామానందం

7



విజయవాడలో కార్టూన్ల ప్రదర్శన

16




శ్రీగుదిబండి వెంకట రెడ్డి నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

35



శ్రీమతి గోవిందరాజు సీతాదేవి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

35



# ముళ్లపూడి
# సింగిల్‌పేజీ హాస్యకథల పోటీ

ప్రఖ్యాత రచయిత ముళ్లపూడి వెంకటరమణగారి పుట్టిన్రోజు జూన్,28
సందర్భంగా సింగిల్ పేజీ హాస్య కథల పోటీ  హాస్యానందం నిర్వహిస్తోంది.
శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి, సికింద్రాబాదు గారు సమర్పిస్తున్న ఈ పోటీలో
అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం!

## పది కథలకు వెయ్యి రూపాయలు చొప్పున పది బహుమతులు

✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు ✦ తెలుగుతనం ఉట్టిపడేలా కథలు ఉండాలి ✦ కొసమెరుపుకి ప్రాధాన్యం!

**కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ- ఏప్రిల్ 20,2021.**

కథలు ఈ మెయిల్‌కి పంపండి- **hasyanandampoteelu@gmail.com**







✦ **డా॥ జి.వి.రామారావు, కెనడా**

**హా**స్యానందం ఫిబ్రవరి సంచిక ఆన్‌లైన్లో చూసాను. చాలా బాగుంది. మార్చి సంచికలో ప్రముఖుల చేతుల్లో హాస్యానందం200వ సంచిక కనువిందు చేశాయి. ఈ సంచికలో ఎడిటరగారు చెప్పినట్లు ఎవరికి పడితే వారికి 'స్ఫూర్తిప్రదాత' అనేయొద్దు అనేమాట చాలా బాగుంది. మన వాళ్ళు చాలామంది గొప్ప గొప్ప పదాలను చాలా ఆషామాషిగా వాడేస్తుంటారు. వాటికి అడ్డుకట్ట వేయటం ఎంతైనా అవసరం.

✦ **ఆర్.కళ్యాణి,బెంగళూరు**

**మా**ర్చి హాస్యానందంలో ప్రచురించిన కథల్లో 'చిల్లర దెయ్యం' కథ చాలా బాగుంది. అలాగే సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్‌ల కష్టాలను నవ్వులతో రంగరించి కథగా అందించిన ఆనందరావు కథ ఆసాంతం నవ్విస్తూ... చదివించింది. ఇక గుండు సుదర్శన్‌గారిపంచ్ సమాధానాలు ఆయన సమయ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.




✦ **ఆర్.మహిధర్, చెన్నై**

**హా**స్యానందం మార్చి సంచికలో హాస్యానందం 200వ సంచిక విజయోత్సవ సభ వివరాలు చదివి థ్రిల్ ఫీలయ్యాము. ఒక హాస్య పత్రిక 200 సంచిక 'మైల్ స్టోన్ దాటటం నిజంగా గ్రేట్. ఈ సభలో పాలుపంచుకున్న హాస్యానందం యోధులకు నా హృదయపూర్వక అభినందనలు. ఈసంచికలో ప్రచురించిన 'అడ్మిన్ ఆనందరావు' కథ నేటి గ్రూపుల డొల్లతనాన్ని ఎండ గట్టింది... మనవాళ్ళు ఏం చేసిన వేలం వెర్రిలా చేస్తారనడానికి ఈ గ్రూపులే సజీవసాక్ష్యాలు. ఎన్నెన్ని గ్రూపులూ... ఎన్నెన్ని గ్రూపిజాలు... పాపం! మనుషులకి ఎన్నెన్ని కష్టాలు!?

✦ **శ్రీలక్ష్మి కోవెలమూడి,గుడివాడ**

**మా**ర్చి హాస్యానందం నవ్వులు పూయించడంలో నూటికి నూరుశాతం సఫలీకృతమయింది. ఈ సంచికలో ప్రచురించిన కథలన్నీ బావున్నాయి. ముఖ్యంగా 'చిల్లరదెయ్యం' కథ సూపర్. భయం ఎక్కడో ఉండదు. మనలోనే ఉంటుందని చెప్పడంలో ఈ రచయిత్రి సక్సెస్ అయ్యారు. సాయిలక్ష్మిగారికి అభినందనలు. ఇక గుండుగారి గడుసు సమాధానాలు పత్రిక్కే హైలెట్ అంటే నమ్మండి! పత్రిక పట్ల మీ శ్రద్ధ ప్రతిపేజీలో కనబడుతోంది. ఆల్ ది బెస్ట్!

✦ **హెచ్.కమలాకర్, విశాఖపట్టణం**

**మా**ర్చి హాస్యానందం పత్రిక సర్వాంగ సుందరంగా ముస్తాబైన తీరు ప్రశంసనీయం. హాయ్...సానందంగా నుండి మూగమనసులు వరకు ఎక్కడా అసభ్యం లేకుండా... హాస్యం, అపహాస్యం కాకుండా కత్తిమీద సాములాంటి ఈ పనిని మీరింత చక్కగా నిర్వహిస్తున్నందుకు మా శుభాకాంక్షలు. ఈ సంచికలో ప్రచురించిన కథలు–మహాబలి,అడ్మిన్ ఆనందరావు, మెమోరి మాణిక్యం, చిల్లర దెయ్యం, అనుకున్నదొక్కటి, యక్షిణి2020... మొదలైన కథలు నవ్వులు కురిపించాయి. ఇక ప్రచురించబడిన కార్టూన్లు వేటికవే పోటీపడి నవ్వించాయి.

✦ **హెచ్.కమలాకర్, విశాఖపట్టణం**

**మా** నవ్వులకు చిరునామా అయిన మా హాస్యానందం పదికాలాల పాటు ఇలానే వెలువడాలని తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు. కార్టూనిస్టులకు మీరు ఇస్తున్న ప్రోత్సాహం చాలా గొప్పది. పెద్ద పెద్ద పత్రికలే కార్టూన్లను ప్రచురించడం లేదు. అలాంటిది మీరు ప్రతినెలా ఇన్నిన్ని బహుమతులు ఇస్తున్న తీరు అభినందనీయం.

## కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి స్మారక కార్టూన్ పోటీలు



**కీ॥శే॥చావలి వెంకట సీతారామ శాస్త్రి ( గీతా శాస్త్రి ఆఫ్ గీతా ఫిలిమ్స్) గారి జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం హాస్యానందం సౌజన్యతో ప్రముఖ కార్టూనిస్టు శ్రీ జె.ఎస్.ఎస్.గారు ఈ పోటీని నిర్వహిస్తున్నారు. కార్టూనిస్టులందరూ పాల్గొని ఈ పోటీని విజయవంతం చేయాలని మనవి.**

**అంశం: సినీ కార్మికులు**

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | రూ.1000/- |
| ద్వితీయ బహుమతి | రూ. 800/- |
| పది స్పెషల్ ప్రైజులు | రూ.300/-చొప్పున |

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరు తేదీ- ఏప్రిల్ 20,2021.**

**కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపండి-**

**hasyanandampoteelu@gmail.com**

# రామానందం

"భవానీగారూ... భవానీగారూ! మీవారు విజయవాడ నుంచి గెంతులేసుకుంటూ వస్తున్నారు."

"అదేంటి... ఆయన బండిమీద రయ్యిన వస్తారు కదా!"

"ఇప్పుడు బండి లేదు... రోడ్డంతా గెంతులే గెంతులు... అందర్నీ అడ్డెట్టి ఆపి, పనారా పిలిచి, హాస్యానందం స్పెషల్ ఇష్యూ ఇచ్చు కుంటూ వస్తున్నారు."

"అవును... స్పెషల్ ఇష్యూ సూపరొచ్చింది. కాఫీ ఇస్తాను లోపలికి రండి."

"కాఫీ ఒద్దండీ.... ఇప్పుడే కూల్‌డ్రింక్ తాగి వస్తున్నాం."

"అబ్బే! ఆ కాఫీ కాదండీ... స్పెషల్ ఇష్యూ కాపీ ఎంత పొగిడేస్తున్నారో జనం.... మీరూ తీస్కోండి."

"ఇగో... మీ వారిచ్చారండీ. కూల్‌డ్రింక్ కూడా వారే ఇప్పించారు. రోడ్డు మీద అందరికీ చెరుకురసమో, కూల్‌డ్రింకో ఇప్పించీ హాస్యా నందం కాపీ ఒకటిచ్చి పంపిస్తున్నారు. ఆ చెరుకుబండి వాడి దగ్గర వందమంది దాకా ఉన్నారు. మేము పరుగెట్టుకొచ్చేసాం."

"అదిగో వస్తున్నారు చూడండి... అయ్యో... ఆ పిల్లని పైకెత్తి అమాంతం గిరగిరా తిప్పేస్తు న్నారు. అది చిన్నపిల్ల గనక సరిపోయింది."

"అయ్యో! అవ్వేం మాటలండీ... పెద్ద పిల్ల లయితే ఆయన అలా ఎందుకు తిప్పుతారు."

"అదిగో చూడండి... మిమ్మల్ని దూరం నుండి చూసి అరుచుకుంటూ, పిలుచుకుంటూ వస్తున్నారు... ఇహ చూసుకోండీ... మిమ్మల్ని గిరగిరా తిప్పీ... మహాప్రభో... నేనెళ్లిపోతా... రోడ్డుమీద రికార్డింగ్ డ్యాన్స్ చూడలేను!! నా మాట విని మీరు కూడా లోపలికెళ్లిపోండి!!

✦ ✦ ✦

"నేను తలుపు మూసేసి అడ్డంగా నిల బడ్డాను.

రాముగారు.... అదే మా ఆయన తలుపు దబ దబా... బాదుతూ... భవానీ! భవానీ!! పిలవట్లేదు... అరుస్తున్నారు.

కృష్ణా గుంటూరు జిల్లాల్లో భవానీ పేర్లున్న వాళ్లందరికీ వినపడేట్లు అరుస్తున్నారు.

ఆ ఆనందంలో తలుపులు నట్టువాంగం చేస్తున్నాయి.

ఓ వెంకయ్యా!... నీదేనయ్యా భారం. తలు పులు తీసేస్తున్నాను!! తీసేశాను.

రాముగారు వస్తూనే ధడేల్‌మని బోర్లా పడ్డారు.

"అయ్యో అయ్యో ఏమయిందండీ..."

"ఏం కాలేదు! నువ్ కూడా దణ్ణం పెట్టహే! దేవుడా మా భవానీ ఉత్త పిచ్చిది... కార్టూన్ కూడా అర్థమవదు. అర్థమైనా నవ్వదు. నవ్వినా ఆ హాస్యానందాన్ని ఎంజాయ్ చెయ్యదు. అంతా లో ప్రొఫైల్... మన్నించండి సామీ."

"ఏంటండీ! ఏమయింది? ఆయన్ని లేవదీసి గాబరాగా అడిగాను.

ఆయన అలౌకికానందంలో తన్మయంగా, చిన్మయంగా, చిద్విలాసంగా, విలాసంగా, చిత్తుగా, గమ్మత్తుగా నవ్వేస్తూ ఒక్కటంటే ఒక్కమాట అర్థం కాకుండా లొడా లొడా, దడాదడా ఎడాపెడా, వాగేస్తూ మా బుగ్గలు గిల్లేస్తూ... బ్యాగులోంచి తీసిన బందరు లడ్డూలు దేవుడి ముందు పోగేసి... మధ్యలో నా కళ్ళకద్ది, తను కళ్ల కద్దుకొని నా నోట్లో కుక్కేస్తూ... లాగేసుకొని మెక్కేస్తూ... చెప్పిందే చెప్పేస్తూ... వీరంగం ఆడేస్తున్నారు.

బ్యాగులోంచి ఏవో టీషర్టులు తీసి... కన్నీళ్ల పర్యంతం అయిపోయి నవ్వేస్తూ... మహాప్రభో ఇన్ని పేజీల సారాంశంలో నాకర్థమైన భాషలో చెప్పాలంటే...

దీనికంతటికీ కారణం- స్వాతి బలరాం గారు!

అసలు విషయం సింపుల్‌గా చెప్పేస్తాను. ఈయన్ని (మీ హాస్యానందం రాముగారిని) చెప్పమంటే దస్తరాలకి దస్తరాలు రాసి కంపో జింగ్‌కిచ్చి ఇంకో స్పెషల్ ఇష్యూ వేస్తారు.



అందుకే నేనే చెప్పేస్తా!


విషయం ఏమిటంటే... శ్రీ'స్వాతి' వేమూరి బలరాం గారు రాముగారిని పిలిపించి, బట్టలు పెట్టి, ఆశీర్వదించి, పత్రిక బాగుందని (హాస్యా నందం) కాంప్లిమెంటిచ్చినందుకీ ఆనందం!

గతంలోకెళితే 20 ఏళ్ళ క్రితం స్వాతిలో లేఅవుట్ ఆర్టిస్ట్‌గా ఉద్యోగం చేసారు రాము గారు. శ్రీబలరాంగారి దగ్గర క్రమశిక్షణ, అంకితభావం నేర్చుకున్నానని ఎప్పుడూ చెప్పే రాముగారు... మరి ఆయన పిలిచి ఇలా సన్మానం చేస్తే ఆనందించరా చెప్పండి. మరో విషయం స్వాతిలో హాస్యానందం ప్రకటన ప్రచురించి రాముగారి పట్ల ఆయన కున్న వాత్సల్యాన్ని ప్రకటించుకున్నారు.

థ్యాంక్యూ సార్! **-భవాని, మిసెస్ రాము**

Happy Birthday

# Shankar గారి రేఖాశీస్సులు



'ఏప్రిల్' లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ
**జన్మదిన శుభాకాంక్షలు.** -హాస్యానందం




హరిప్రసాద్- ఏప్రిల్, 01



కిరణ్- ఏప్రిల్, 01




రామ్‌శేషు- ఏప్రిల్, 02



పుక్కళ్ళ రామకృష్ణ- ఏప్రిల్, 02



నందు- ఏప్రిల్, 05




లాల్- ఏప్రిల్, 06




సునీల దీక్షిత్- ఏప్రిల్, 09



సీతారామరావు.కె- ఏప్రిల్, 10



నాగ్రాజ్- ఏప్రిల్, 23



లేపాక్షి- ఏప్రిల్, 26

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

### ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ ! / ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-



మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.

ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్- **శ్రీధర కుమార్** **కార్టూన్ 51 వ పేజీలో**



కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం** **శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.




ఈ నెల పురస్కార గ్రహీత **– దాస్**

కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్. (జె.శ్రీరామచంద్రమూర్తి గారు)** వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**











కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో **శ్రీకుప్పచ్చి సుందరేశయ్య, శ్రీమతి సత్యవతి** (కోవూరు) **వార్లు** కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**





# ఎల్బీశ్రీరాం ఫన్ ప్రశ్నలకు-

# సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

గమనిక: ప్రశ్నకి ప్రశ్న సమాధానం కారాదు! -ఎల్బీ

*Cartoons: Sangram*






✦ మొదటి ప్రశ్న ఏమడుగుతాను అనుకున్నారూ..?

**ప్రశ్న కాని ప్రశ్ననో...జవాబులేని ప్రశ్ననో అడుగుతారు అనుకున్నా! చివరికి అలాగే అడిగారు స్మీ!**

✦ అలా ఎందుకనుకున్నారూ..?

**నాకు జవాబే కాదు... మీకు ప్రశ్న కూడా దొరకట్లేదని డౌటొచ్చి!(ఏమి అడిగేదీ... వాడినేమి అడిగేదీ... అని ముందే ఇచ్చారుగా క్లూ)**



✦ 'అడిగేవాడికి చెప్పేవాడు లోకువ' అని కదా అంటారూ? మరి ఈ శీర్షికలో మీరెందుకు ఇంత తెలివిగా రివర్సులో స్కీమ్ చేసి, మాతో ఆడుకుంటారూ?


**'సామెత' ని రివర్స్ చేద్దామనీ!**



✦ కారం తగ్గించేసినవాడు...
వెటకారం తగ్గని తుంటరివాడిని...
ఏమి అడిగేదీ.. వాడినేమి అడిగేదీ...
అడిగెదనని కదువడి జను...
తడబడు నడుగిడు నడుగిడదు...అంతేనా!? సుదర్శనా...!!

**ఇన్ని 'కారాలు' గురించి తెలిసాకా.... ఇంకెందుకాలస్యం?**
**చుట్టండి ప్రశ్నకి శ్రీ'కారం'...**
**అ'దు'గెయ్యండి... అ'డి'గెయ్యండి...**
**డి, డి, దు, దు లు లేకుండా!**

✦ దేవుఁడు ప్రత్యక్షమై వరమడిగితే? (నా భక్తుడు ఎల్బీతో వెటకారాలొద్దని)



**బ్రాకెట్టులోని సీక్రేట్టు డీకోడ్ చేస్తే... దేవుడు 'వరం' అడుగుతున్నట్టు లేదు... శపిస్తా జాగర్త అని శాసించినట్టుంది!(అయినా, ఇవ్వాల్సినవాడు అడగటం ఏంటండీ... వరం!)**



✦ 'పుసుక్కున' నేను-మీరు యాక్టర్లు ఐపోడం 'విష్ణుమాయ' అంటారా?

**నలుగురు 'కిసుక్కున' నవ్వేలా... మన సీక్రేట్ 'పుసుక్కున' ఇలా సెప్పేయటం మాత్రం ఏ మాయ కాదు... ఒట్టి అమాయ(కత్వం)!!**



✦ మీ జ్ఞానం ఎక్కువగా ఎక్కడ సంపాదించుకో గలిగేరు? పుస్తక ప్రపంచంలోనా, ఈ మాయా ప్రపంచంలోనా, సినీమాయా ప్రపంచంలోనా?

**ఈ మూడు ప్రపంచాల్లోనూ సంపాదించగలిగేది మాత్రం 'జ్ఞానం' కాదన్న 'జ్ఞానం' సంపాదించ గలిగాను.**



✦ కొందరి కొంటెతనం అజ్ఞానంగా ఉంటుంది! మీలాంటి కొందరి విజ్ఞానం కొంటెతనంతో ఉంటుంది! అందుకేనా మీరంటే నాకు అసూయగా ఉంటుంది?


**కొందరి 'సైలెన్స్' జ్ఞానంగా చెలామణి అవుతుంది... మీలాంటి కొందరి(లో) జ్ఞానం 'సైలెంట్'గా ఉంటుంది... అందుకేనా సైలెన్సంటే నాకు అర్థం కానిదిగా ఉంటుంది?!**





✦ ఈ సమాజంలో మంచివాడిగా బతికేవాడూ, మంచి వాడనిపించుకునేలా బతికేవాడూ- ఎవరెక్కువ కష్టజీవి? ఎవరెక్కువ దురదృష్టజీవి?

**మంచివాడుగా బతికేవాడూ 'కష్ట'జీవి... మంచివాడు 'అనిపించుకునేలా 'బతికేవాడూ 'సుఖ'(లౌక్య)జీవి... మంచివాడిగా బతికినా, అనిపించుకోలేనివాడు 'దురదృష్ట'జీవి! (హమ్మయ్య... బతుకుజీవుడా...చెప్పేసా...నేను 'ధన్య'జీవి)**



✦ కొంతమంది పైకి ఎంత సీరియస్సుగా ఉన్నా- మానసికంగా ఎప్పుడూ ఎంతో ఆహ్లాదంగా, అందమైన జీవితాన్ని ఆస్వాదిస్తూ గడిపేస్తారు! మీలాగ! అదెలాగ?

**'లోపల' సీరియస్సుగానూ, సిక్ గానూ ఉండకపోవటంవల్ల!**

**('పైకి' కూడా నేను హిలేరియస్సే అని కొందరు నవ్వంటే గిట్టని వాళ్ళు కామెంట్ చేస్తుంటారు... ఏం చేయమంటారు?!)**



✦ ఈ రెండిట్లో ఒక వేలు పట్టుకోండి-

(i) అర సీను వేషం- పదిలక్షలు

(ii) పది' గొ-ప్ప' సీన్లు- అర లక్ష

**లక్షల్లోనూ, అరలక్షల్లోనూ ఆఫర్లు ఇస్తూ... అరకొరగా వేలు(వందలు) పట్టుకోమంటే ఎందుకు పట్టుకుంటా?...ముట్టనుగాక ముట్టను!**

✦ 'కరోనా' ప్రపంచానికి నేర్పిన పాఠం ఏమిటి? నేర్పలేకపోయిన పాఠం ఏమిటి?

**ఒక్కోసారి 'పాజిటివ్' కూడా నెగిటివ్ అవ్వొచ్చనీ... (నేర్పిన పాఠం)! నెగిటివ్ అంటే ఎప్పుడూ నెగిటివే కాదనీ...(నేర్పలేకపోయిన పాఠం) !**




ఈ 'ప్రశ్న-జవాబుల్తో' పాఠకులకి అర్థమైపోయుంటుంది- 'సుదర్శన్ తోనా వెటకారాలూ' అని!

Congrats Sudarsan garu...
Thanks Ramu garu...

మీ- ఎల్ife is a బీeautiful

సీరియల్



# లక్కేఖేలో

**జి. రవికిరణ్**

**"హ్యాపీ బర్త్‌డే స్వాతి. మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" అన్నాడు కిషోర్.**

**"మా నాన్నగారు వైజాగ్ రైల్వేలో చేస్తారు. అమ్మ హౌస్ వైఫ్. అన్నయ్య ఉన్నాడు పెళ్ళయింది. ఎస్‌బిఐ లో జాబ్. మా వదిన ఆర్ అండ్ బి లో జాబ్. వాళ్ళకు ఓ పాప. సెకండ్ క్లాస్" చెప్పింది స్వాతి.**

**"అబ్బో ఇంట్లో అందరూ సర్కారోళ్ళే" అన్నాడు కిషోర్.**

**కోపంగా చూసింది స్వాతి.**

**"నేనెందుకు చెబుతున్నా ఇవన్నీ" అంది.**

"అవును ఎందుకు చెబుతున్నావ్ సడెన్‌గా" అన్నాడు కిషోర్.

"మా నాన్నగారు ఫైవ్ ఇయర్స్ బ్యాక్ చనిపోయారు. అమ్మ హౌస్ వైఫ్. మాది విజయవాడ దగ్గర ఊరు. 120 ఎకరాల పొలం వుంది. అవును మీ ఆస్తి ఏముందో చెప్పలేదు" అన్నాడు కిషోర్.

"ఎందుకు?" అడిగింది స్వాతి.

"అవును ఎందుకు?" అన్నాడు కిషోర్.

"హే పో" అంటూ స్వాతి బయటకు నడిచింది.

"ఆగు స్వాతి" వెనకాలే కిషోర్ వెళ్లాడు.

"అసలేంటి సంగతి నాకు అర్థం కావటం లేదు. నీకు కోపం ఎందుకంత స్పీడుగా వస్తుంది" అడిగాడు కిషోర్.

"నీకు అర్థం కాదు. నీతోపాటు రోజూ రెస్టారెంట్లు తిరిగినా అర్థం కాదు. నువ్వు వాట్సప్ మెసేజ్ చేయకపోతే పదిసార్లు నీ స్టేటస్ చూసి చూసి నేనే మెసేజ్ పెట్టినా అర్థంకాదు. ఫేస్‌బుక్‌లో ఏ ఫోటో పెట్టినా నీకు అర్థం కాదు. నువ్వు ఆఫీసుకు ఐదు నిముషాలు లేటయినా ఫోన్ చేస్తానే. అయినా నీకు అర్థంకాదు. మూడురోజులు మాట్లాడకుండా ఉండలేకపోయాను. నువ్వు అలా ఉండాలి. ఇలా ఉండాలి అని గైడెన్స్ ఇచ్చినా నీకు అర్థం కాదు" కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి స్వాతికి.

"అరే ఏడుస్తున్నావేంటి. నువ్వు ఏడిస్తే నాకు కూడా ఏడుపొస్తుంది స్వాతీ" అన్నాడు కిషోర్.

"నిజంగానే నాకు అర్థం కావటంలేదు స్వాతి" అన్నాడు కిషోర్.

"సచ్చినోడా నేను నిన్ను ప్రేమిస్తున్నానురా. కాని నీతో గొడవపడితే గాని నాకూ తెలియలేదురా" అని కిషోర్ గుండెల మీద కొట్టింది స్వాతి.

ఒక్కసారిగా నవ్వాడు కిషోర్.

"నవ్వుతావేంట్రా" అని మళ్ళీ గుండెల మీద కొట్టింది స్వాతి.

"నీ నోటి వెంబడి ఈ మాట వినడానికే ఇంతసేపు ఓపిక పట్టాను స్వాతి. చాలు నా జన్మ ధన్యమైపోయింది. ఇక ఇండియా వారల్డ్ కప్ గెలవకపోయినా ఫర్వాలేదు. రాహుల్ గాంధీ పిఎం కాకపోయినా ఫర్వాలేదు. జగన్ సీఎం కాకపోయినా ఫర్వాలేదు. ఏపీ మరోసారి ముక్కలైనా ఫర్వాలేదు. నువ్వు నా సొంతం. ఇది చాలు నాకు" అన్నాడు హ్యాపీగా కిషోర్

ఆశ్చర్యంగా చూస్తున్న స్వాతి కళ్ళల్లో కళ్ళు పెట్టి "ఐ లవ్ యూ స్వాతీ" అన్నాడు కిషోర్.

**ఇంతకు ముందు...** మహేష్, కిషోర్ ఇద్దరు స్నేహితులు. ఒకే ఆఫీసు, ఒకే ఇల్లు. కానీ ఇద్దరి మనస్తత్వాలు వేరు వేరు. మహేష్ చాలా స్పీడు. కిషోర్ నెమ్మదస్తుడు, భయస్తుడు కూడా! ఆఫీసులో బాసు పి.ఎ. అంటే ఇష్టం కానీ చెప్ప లేదు. కలల్లో ఆమెతో విహరిస్తుండం, కబుర్లు చెప్పడం లాంటివి చేస్తుంటాడు. మహేష్ అలా కాదు. రోజుకో అమ్మాయితో షికార్లు, కాలక్షేపలు చేస్తుంటాడు. **తర్వాత...**

వెంటనే “విల్ యూ మ్యారీ మీ” అడిగాడు.

ఆనందంగా తలూపింది స్వాతి. ఇద్దరూ ఒక్కసారే కౌగిలించుకున్నారు. చుట్టూ ఉన్న అందరూ వీరినే ఆశ్చర్యంగా చూస్తున్నారు. కాసేపటికి తేరుకుని ఇద్దరూ సిగ్గుపడి లోపలికి వెళ్లిపోయారు.

వెంటనే ఆ ఆనందంలో మహేష్‌కి ఫోన్ చేసాడు కిషోర్.

“అరేయ్. స్వాతి నన్ను లవ్ చేస్తోందిరా. చెప్పేసిందిరా... చెప్పేసింది. నా లవ్ సక్సెస్. ఎక్కడున్నావురా. సాయంత్రం పార్టీ ఇస్తా” అన్నాడు.

“కంగ్రాట్స్. సాయంత్రం నేను బిజీ. నేను, కోమలి పబ్‌కు వెళ్తున్నాం.” చెప్పాడు మహేష్.

“అరేయ్ మళ్లీ కొత్త అకౌంట్ ఓపెన్ చేసావా. వద్దురా” అన్నాడు కిషోర్. ఫోన్ పెట్టేసాడు మహేష్.

“ఏంటీ ఎక్కడున్నాడంట?” అడిగింది స్వాతి వచ్చి.

“వీడికి ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు. ఆ మదాలస వీడంటే పడి చస్తుంది. ఒక్కరోజు కూడా కాలేదు. అప్పుడే కో

“సాయంత్రం పబ్‌కు వెళ్తున్నారంట” అన్నాడు కిషోర్.

“హే కిషోర్. పబ్ ఒక్కసారి చూపిస్తావా. నాకెప్పటినుంచో చూడాలని ఉంది. ప్లీజ్ ప్లీజ్” అడిగింది స్వాతి.

“కాని అక్కడ కల్చర్.....” అంటూ నసిగాడు కిషోర్.




“చూసి వచ్చేద్దాం. నా బర్త్‌డే గిఫ్ట్ అనుకో” అడిగింది స్వాతి.

“సరే వెళదాం” అన్నాడు కిషోర్.

✦ ✦ ✦

పబ్‌లో లైట్లు వెలిగిపోతున్నాయి. పార్టీవేర్‌లో అందరూ స్టైల్‌గా తయారయి వచ్చారు. కిషోర్, స్వాతి లోపలికి వెళ్ళారు. స్వాతి ఆశ్చర్యంగా, ఆనందంగా చుట్టూ చూస్తోంది. ఇంతలో మహేష్, కోమలి వచ్చారు.

“హాయ్ స్వాతీ! హ్యాపీ బర్త్‌డే అండ్ కంగ్రాట్స్” అంటూ కిషోర్ వంక చూపించాడు. అర్థమైన స్వాతి సిగ్గుపడుతూనే “థాంక్స్” అంది.

పక్కనే ఉన్న కోమలిని చూసి స్వాతి నవ్వింది. మహేష్‌ని పక్కకు పిలిచి “ఇదేం పద్ధతి మహేష్. మదాలసను వదిలేసి ఈ అమ్మాయిని పట్టుకున్నావ్” అడిగింది.

“నో నో అలాంటిదేమీ లేదు. జస్ట్ ఫర్ ఫన్ అంతే” అన్నాడు మహేష్.

ఇంతలో మ్యూజిక్ ఒక్కసారిగా స్టార్టయింది. అందరూ డాన్స్ స్టార్ట్ చేసారు. జంటలు రెచ్చిపోతున్నాయి. ఒకరి నడుం ఒకరు పట్టుకుని ఊగిపోతున్నారు. కొందరు కిస్‌లు ఇచ్చేసుకుంటున్నారు. అవన్నీ చూసిన కిషోర్ స్వాతి

వంక చూసాడు. కిషోర్ చూపులు అర్థమైన స్వాతి బుగ్గలు ఎరుపెక్కాయి.

"డాన్స్ చేద్దామా?" అడిగాడు కిషోర్.

సరేనన్నట్లు తలూపింది స్వాతి.

స్వాతి నడుం మీద చేయి వేసి దగ్గరకు తీసుకున్నాడు కిషోర్. ఒక్కసారే వెయ్యి ఓల్టుల కరెంట్ పాస్ అయినట్లు అయింది స్వాతికి. సిగ్గుతో కళ్ళు మూసుకుంది. ఇద్దరూ మెల్లగా డ్యాన్స్ మొదలెట్టారు. స్వాతిని అంత దగ్గరగా చూస్తున్న కిషోర్‌కి మతిపోతోంది.

వీరిద్దర్నీ మొదట్నుంచి ఓ బ్యాచ్ గమనిస్తోంది. అప్పటికే మందు కిక్కు ఎక్కువై వళ్ళు తీటగా ఉంది వారికి. కిషోర్, స్వాతిల వ్యవహారం చూడగానే వారికి కొత్త అని అర్థమైపోయింది. సంప్రదాయక అందమైన స్వాతిని చూసి వారి బాడీలు కబడ్డీకి సిద్ధమైపోయాయి.

తన్మయంగా ఒకరినొకరు కౌగిలించుకున్న వారిపై చేతులు వేసాడొకడు.

"బ్రదర్ డాన్స్ చేసేది ఇలా కాదు. ఆర్ యూ న్యూ ఫర్ పబ్" అన్నాడు.


అవునన్నట్లు తలూపాడు కిషోర్.

"సీ" అంటూ సడెన్‌గా స్వాతిని పట్టుకుని వాడివైపు లాగేసి నడుం పట్టుకుని ఊపడం మొదలెట్టాడు.

స్వాతి ఒక్కసారిగా వాడిని తోసేసి కిషోర్‌ని పట్టుకుంది.

కిషోర్ కూడా కోపంగా చూసాడు.

"హే బేబీ! దిసీజ్ నాట్ మేనర్స్ యూ నో"



అంటూ మళ్లీ చేయి పట్టుకోబోయాడు వాడు.

ఇక కిషోర్ ఆలస్యం చేయలేదు. స్వాతి వంక చూసాడు. స్వాతి చూపులతోనే ఏం చేయాలో చెప్పేసింది. అంతే బలంగా ఒకే ఒక్క పంచ్ వాడి మొహం మీద కొట్టాడు.

కింద పడిపోయాడు వాడు. వాడి పెదవుల నించి రక్తం కారుతోంది, వాడి బ్యాచ్ అంతా రంగంలోకి దిగిపోయారు.

కిషోర్ జిమ్‌కి వెళ్లి మరీ పెంచుకున్న ఫిట్‌నెస్‌ని వాడటం మొదలెట్టాడు.

ఇంతలో మహేష్ వచ్చాడు.

స్వాతిని, కిషోర్‌ని, ఆ సిట్యుయేషన్‌ని చూడగానే విషయం అర్థమైపోయింది. తను కూడా రంగం లోకి దిగాడు. కిషోర్, మహేష్ ఇద్దరూ కలసి వాళ్ళని చితక్కొట్టేసారు.

ఇంతలో పబ్ మేనేజ్‌మెంట్ బ్యాచ్ వచ్చి పరిస్థితిని కంట్రోల్ చేసింది. ఇదంతా చూసి కోమలి భయంతో ఏడుపు అందుకుంది.

"ఏయ్....డోంట్ బీ పానిక్....నథింగ్ విల్ హ్యాపెన్" అంటూ స్వాతి బయటికి తీసుకెళ్లింది.

మహేష్, కోమలి బైక్‌పై వెళ్లిపోయారు. కిషోర్ స్వాతిని హాస్టల్ దగ్గర డ్రాప్ చేసాడు.

"సారీ కిషోర్! పబ్‌కి వెళదామని నేనే అనవసరంగా అడిగాను." అంది స్వాతి.

"ఎందుకు సారీ. నీకు ఆ ఫైటింగ్ గుర్తొస్తోందా....కాని నాకు దానికి ముందు మన ఫైటింగే గుర్తుకొస్తోంది." అన్నాడు కిషోర్ నవ్వుతూ.

సిగ్గుపడుతూ నవ్వింది స్వాతి.

"లవ్ యూ కిషోర్....బై" చెప్పింది స్వాతి.

"బై" అంటూ వచ్చేసాడు కిషోర్.

✦ ✦ ✦

పొద్దున్నే మెలకువ వచ్చింది కిషోర్‌కి.

కళ్ళు తెరవగానే ఎదురుగా కాఫీకప్పుతో స్వాతి. ఆశ్చర్యపోయాడు.

సడెన్‌గా లేచాడు.

"ఏంటి పొద్దున్నే వచ్చావు? అడిగాడు.

"నీ కోసమే" గారంగా అంది స్వాతి.

మహేష్ ఉన్నాడేమోనని చూసాడు.

"నేను రాగానే మహేష్ బయటికెళ్లిపోయాడు" చెప్పింది స్వాతి.



"మరిక ఆలస్యం దేనికి?" అంటూ ఒక్క సారిగా స్వాతిని గట్టిగా హత్తుకున్నాడు.

"నీకు మరీ తొందరెక్కువైంది" అంది స్వాతి గిల్లుతూ.

"నా రైలు జీవితకాలం లేటు. ఇప్పటికే ఎంతో మిస్ అయ్యాను. నన్ను ఆపకు" అన్నాడు కిషోర్ రెచ్చిపోతూ.

"నువ్వెంత మిస్ అయినా నీ మిసెస్ అయ్యే వరకు నో ఛాన్స్" అంటూ తోసేసింది స్వాతి.

"అదే మరి" అంటూ బుంగమూతి పెట్టాడు కిషోర్.

ఫక్కున నవ్వింది స్వాతి.

వీపు మీద గుద్దటం మొదలెట్టింది స్వాతి.

"అబ్బా! వద్దు వద్దు ప్లీజ్.... కొట్టొద్దు" అంటూ అరవడం మొదలెట్టాడు కిషోర్.

వెనక్కి తిరిగి చూస్తే మహేష్ నవ్వుతూ కనపడ్డాడు. చుట్టూ చూసాడు. స్వాతి కనపడలేదు.

"ఏంట్రా! మళ్ళీ కల? ఇప్పుడు కూడా గుద్దులేనా....నో ముద్దులా?" అడిగాడు మహేష్.

"అవున్రా.. కాని ఆ గుద్దులు కూడా ముద్దు లేరా. ఎందుకంటే అవి ఇస్తున్నది నా స్వాతి కదా" అన్నాడు తన్మయత్వంగా కిషోర్.

## అమ్మతోడు



నాకు ఆకలేసినప్పుడల్లా...
లోపల్నించి ఒక్కటి తంతాను.

ఇంతలో మహేష్ ఫోన్ మోగింది.

"హాయ్ మదాలస! నేను కొంచెం బిజీ. వన్ వీక్‌లో ప్రాజెక్ట్ కంప్లీట్ చేయాలని బాసు క్లాసు. అందుకే గ్లాసు కూడా పుచ్చుకోకుండా పనిలో వుంటున్నా" అన్నాడు మహేష్.

అవతలినించి ఫోన్ కట్.

"అదేంట్రా....పాపం" అన్నాడు కిషోర్.

"నాన్నా! సింగిల్ థియేటర్‌లాంటి నీలాంటోళ్ళకు సింగిల్ లవర్. కాని నాలాంటి మల్టీప్లెక్స్ గాళ్ళకి మల్టిపుల్ లవర్స్. ఈ రోజు నా డేట్ ఆల్‌రెడీ అలాటెడ్ టు కోమలి." అన్నాడు మహేష్.

"అంత తొందరగా ఎలా పడేసావురా ఆ కోమలిని?" అడిగాడు కిషోర్.

"ఎంపీసీ బాగా చదవాలిరా. అప్పుడే అమ్మాయిలని పడేయొచ్చు" అన్నాడు మహేష్.

"మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ. మొబైల్‌తో మొదలెట్టి వాట్సప్ దాకా ఎన్నిసార్లు ఏ మెసేజ్ పెట్టాలో లెక్క తెలియాలి. ఇది మాథ్స్. ఎప్పుడు ఏ డైలాగ్ కొడితే ఏ రెస్పాన్స్ వస్తుందో ఆ థియరీని వాడాలి. ఇది ఫిజిక్స్. ఎక్కడ టచ్ చేస్తే ఎక్కడ నుంచి సెగ పుడు తుందో తెలుసుకుని టచ్ చేయా లి. ఇది కెమిస్ట్రీ. ఈ మూడింటి లోనూ నేను మెరిట్ స్టూడెంట్‌ని. అందుకే ఎంత పెద్ద కటౌట్ అయినా మన కటింగ్‌కి పడిపోవాల్సిందే" అంటూ ఆయాసంగా చెప్పి ఆగాడు మహేష్.

"నీకో దండంరా బాబూ! నా అదృష్టం బాగుండి స్వాతి దొరికింది. ఇవన్నీ నేనెక్కడ పడేదిరా బాబూ" అన్నాడు కిషోర్.

"అరేయ్ అవన్నీ పడకపోతే.....పడిన పిట్ట కూడా జారిపోతుందిరా" అన్నాడు మహేష్.

"వద్దులే నాయనా. నేను జారిపోకుండా స్వాతియే పట్టుకుంటుందిరా. ఆ ఎంపీసీ ఏదో స్వాతి నా మీద ప్రయోగిస్తుందిలే. నీ చావు నువ్వు చావు. థాంక్స్." అన్నాడు కిషోర్.


ఇంతలో కిషోర్ ఫోన్ మోగింది.

ఆనందంగా ఫోన్ ఎత్తాడు కిషోర్.

"బాగా డిస్టబ్ అయ్యావా?" అడిగాడు కిషోర్.

"డిస్టెన్స్ మెయిన్‌టెయిన్ చేయలేనంత డిస్టబ్ అయ్యాను." అంది స్వాతి.

"నిజం చెప్పనా....నేను కూడా" అన్నాడు కిషోర్. **(సశేషం)**



# విజయవాడలో విజయవంతమైన రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శన

దీ.21-3-2021 ఆదివారం నాడు విజయవాడలో, హాస్యానందం, ప్రముఖ కార్టూనిస్టు శ్రీబాచిగారి సమన్వయంతో 160మంది కార్టూనిస్టుల కార్టూన్లతో కార్టూన్ల ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. బందరురోడ్డులోగల మాకినేని బసవపున్నయ్యవిజ్ఞానకేంద్రంలో ఈ ప్రదర్శనను ఏర్పాటుచేశారు.

తొలి తెలుగుకార్టూనిస్టు శ్రీ తలిశెట్టి రామారావు గారి కార్టూను నుంచి నేటి వర్ధమాన యువకార్టూనిస్టుల కార్టూనులవరకు అందరివీ ప్రదర్శించబడ్డాయి. ఈ ప్రదర్శనను శ్రీ కే.వి.వి. సత్యన్నారాయణగారు ప్రారంభించగా ఆసక్తిగ ఎదురుచూస్తున్న సందర్శకులు కార్టూన్లను చూడడానికి ఎగబడ్డారు.

కార్టూనిస్టు శ్రీ బాచిగారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్టూనిస్టు శ్రీ లాల్ గారు సంకలనం చేసిన “ఆలిండియా తెలుగు కార్టూనిస్టుల డైరెక్టరీ 2021” పుస్తకాన్ని ప్రముఖ కార్టూనిస్టులు శ్రీ సరసిగారు, శ్రీ బాచిగారు, శ్రీ హాస్యానందంరాముగారు, శ్రీమతి పద్మగారి సమక్షంలో ఆత్మీయ అతిధి శ్రీ మురళిగారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సహాయసహకారాలందించిన శ్రీ కే.వి.వి. సత్యన్నారాయణ గారికి హాస్యానందం తరఫున సన్మానం చేయడం జరిగింది.

హాస్యానందం సంపాదకులు శ్రీ రాము గారు మాట్లాడుతూ– “ ఈ కార్యక్రమం మున్ముందు మరింత గొప్పగా చేయడానికి ప్రయత్నిస్తాము. ఇందులో ఇంత మంది కార్టూనిస్టులు పాల్గొవటం చాలా సంతోషంగా ఉంద”న్నారు.

విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమం ఇరు తెలుగు రాష్ట్రాల నుంచీ హాజరైన 90 మందికి పైగా కార్టూనిస్టులతో కళకళలాడింది. వివిధ కార్టూనిస్టుల కార్టూను సంకలనం పుస్తకాలు, కార్టూనిస్టులకు కావలసిన పెన్నులు, పెన్సిల్లు, పేపరు ఇతర సామగ్రిని తగ్గింపురేట్లతో









అమ్మకానికి ఉంచడం జరిగింది.

శ్రీబాచిగారు మాట్లాడుతూ–"కార్టూనిస్టులకు ఒక అసోసియేషన్ ఉంటే ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందడానికి అవకాశముంటుంద"న్నారు.

శ్రీసరసిగారు కార్టూనిస్టులకు మంచి మంచి సలహాలు ఇచ్చారు.

శ్రీ లాల్ గారు–"కార్టూనుకళను వ్యాపారప్రకటనల వేపు మళ్ళించి అటు వ్యాపారస్తులు, ఇటు కార్టూనిస్టులూ ఆర్థిక లబ్ధి పొందాలని సూచనయిచ్చారు.

మధ్యాహ్నం 1 గం. నిర్వాహకులు ఏర్పాటుచేసిన విందు ఆరగించిన తరవాత కార్టూనిస్టులందరూ తమతమ అనుభవాలను పంచుకున్నారు. హాజరయిన ప్రతి కార్టూనిస్టుకూ ఒక డెస్కు కేలండరు, పెన్సిల్ , చిన్న నోట్ బుక్ అన్నిటినీ మించి "ఆలిండియా తెలుగు కార్టూనిస్టుల డైరెక్టరీ2021" పుస్తకాన్ని ఉచితంగా అందజేశారు.

**ఈ ప్రదర్శనలో ప్రదర్శింపబడిన కార్టూన్లతో ఒక 'సావనీర్' విడుదల చేస్తామని హాస్యానందం రాముగారు కార్టూనిస్టుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.**

ఇంత చక్కని కార్యక్రమం నిర్వహించినందుకు హాజరైన కార్టూనిస్టులు, సందర్శకులు తమ విలువైన అభిప్రాయాలను విజిటర్స్ బుక్ లో రాసారు. కార్టూనిస్టులందరూ ఆనందోత్సాహాలతో ఎవరి ఇళ్ళకువాళ్ళు ప్రయాణమయారు..

**–లాల్, వైజాగు**





**'కలయిక – యిక కల కారాదు!'**

కలవడం, కలిసి రావడం, కలిసి మాట్లాడటం లాంటి వాటిని పొట్టన బెట్టుకున్న కరోనా మహమ్మారి కాస్త మొహం చాటేసిన శుభ తరుణంలో స్వాతి వానలా కార్టూనిస్టులందరం కలిసాం విజయవాడలో. నవ్వుల జల్లుల్లో తడిసాం. ఆ నవ్వుల్ని కురిపించిన కార్టూన్ల మేఘాలు ప్రదర్శన జెండాలై అలరారాయి. మిత్రులెవరికీ దూరాలు భారాలు కాలేదు. రెండు రాష్ట్రాల నించి వచ్చిన పాత, కొత్త మిత్రులు ఆ కలయికని ఎప్పటికీ గుర్తుంచుకునే తీపి జ్ఞాపకంగా మలిచారు. తీపి వంటకాలతో నోరూరించే భోజనాలు వడ్డించి, పెళ్లి వారికి చేసినట్లు అతిథి మర్యాదలు చేసిన నిర్వాహకులు –ముఖ్యంగా హాస్యానందం రాము, బాచి గార్ల ఆప్యాయత, పడిన శ్రమ మరిచిపోలేనివి. తరచూ మనం ఇలా కలవాలి. కలిసి మన అనుభవాలు పంచుకోవాలి. తెలుగు కార్టూనిస్టుల వైభవం, ప్రాభవం ప్రపంచవ్యాప్తంగా చాటాలి.

ఎన్ని మహమ్మారులు వచ్చినా మన కలయిక ఎప్పటికీ ఇక కల కారాదు.

**–సరసి**

**ఆం**ధ్రప్రదేశ్ తెలంగాణ నుండి విడిపోయాక రాష్ట్ర రాజధాని విజయవాడలో ఇంతమంది కార్టూనిస్టులతో యింత పెద్ద కార్టూన్ ఎగ్జిబిషన్ జరుపుకోవడం యింతమంది కార్టూనిస్ట్ మిత్రులు కలుసు కోవడం రాబోవు తరాల కార్టూన్స్టులకు యిది పూలబాట కావాలని ఆశిద్దాం.

**–బాచి**

**మొదటి వరుసలో నిలుస్తుంది**

విజయవాడ లో కార్టూన్ ఎక్జిబిషన్ చూసిన తరువాత 1980కి ముందు రోజులు మరలా రాబోతున్నాయనిపిస్తోంది.
(ఏ రంగానికీ తీసిపోని కార్టూన్ రంగం ఎందుకోవెనుకబడింది.) అంతా తరలి వచ్చి ఈ ప్రదర్శనను విజయవంతం చేశారు. మనం గుర్తింపు కార్డులు, పాస్ ల కోసం కృషి చేద్దాం. ఆ రోజున కార్టూనిస్ట్ ల ఉత్సాహం చూస్తుంటే ముందు ముందు కార్టూన్ రంగం మొదటి వరుసలో తప్పక నిలుస్తుందనిపిస్తోంది. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాముగారికి, బాచి గారికి, పూర్తి సహకారం అందించిన సత్యనారాయణ గారికి నమస్కారాలు.

**–డా॥ రావెళ్ళ శ్రీనివాసరావు**



# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## తెలివి

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

**త**లుపు దబదబా బాదేస్తున్న శబ్దం వినిపించడంతో గబాలున ఉలిక్కిపడి లేచిన లక్ష్మమ్మ-

"మంచి నిద్రను చెడగొట్టేశారు... వస్తున్నా" అని కేకేసి,"ఛ!ఛ!! వేళా పాళా లేకుండా పాతాళ భైరవి మాంత్రికుడిలా ఈ వేళప్పుడే కస్సుబుస్సుమంటూ రాకపోతే, పొద్దున్నే మొదటి బస్సుకు రావచ్చుగా. కొంపలు అంటుకుంటాయా?" అని నసుగుతూ వెళ్ళి తలుపు తీసి, శేఖరాన్ని ఎగాదిగా పరిశీలనగా చూస్తూ-

"ఇంత రాత్రి పూట ఆ మారుమూల పల్లెటూరు నుంచి మన ఊరికి ఆటోలు, బస్సులు ఏవి ఉండవు... పైగా దెయ్యం... మూఢ నమ్మకంతో, జనం కూడా అటూ ఇటూ రాత్రి తిరగరు కదా! మరి మీరెలా వచ్చారు??" అడిగింది ఆశ్చర్యంగా.

"వచ్చి చచ్చానో లేదో, పుర్రె పగిలే చచ్చు, పుచ్చు భేతాళ ప్రశ్నలు ఆపు ముందు!!" అని కాస్త వేగంగా తలుపు తోసుకుంటూ లోనికి వచ్చాడు.

దాంతో తలుపు అంచు లక్ష్మమ్మ ముక్కుకి తగిలి, ముక్కు పగిలింది.

దాంతో "చంపాఢ్రా దేవుడోయ్!" అని ముక్కు రుద్దుకుంటూ- "వెధవ సంత! కొంచెం నిదానం, విధానం లేకుండా మైదానంలో ఎద్దు దూసుకొచ్చినట్టు అలా తోసుకు రాకపోతే ఏం?! ఛ!ఛ!!" అని వాచిన ముక్కుని తడుముకుంటూ లోనికి నడిచిందామె.

ఇంతలో శేఖరం ముఖం కాళ్ళు చేతులపై నీళ్ళు చిలకరించుకొచ్చి, "ఇంత రాత్రి ఎలా వచ్చానని అడిగి ఆశ్చర్యపోకు. నీకు తెలుసుగా నా బుర్ర ఒక ఊట బావి. అందులో తెలివి రోజూ ఊరుతూనే ఉంటుంది. ఆ తెలివి తేటలలో కొంచెం తోడి, వాడి ఇలా వచ్చేసాను" చెప్పాడు కాస్త గర్వంగా.

"అదే ఎలా అని అడిగి చస్తున్నాను..."

అతను ఎలా వచ్చిందీ ఆమెకి పూర్తిగా వివరించాడు.

దాంతో ఆమె శేఖరం వైపు ఓ క్షణం నోరెళ్ళబెట్టి చూసి, "ఈ చావు తెలివి తేటలకి ఏం తక్కువ లేదు!" అని లోనికి నడిచింది.

"ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! శేఖరం అంత మారుమూల పల్లె నుండి ఏ రవాణా సౌకర్యాలూ లేకపోయినా అతను ఎలా రాగలిగాడు?" అడిగాడు తర్కారావ్.

"ఏముంది సార్! చాలా తేలిక, ఎవరో ఒకరిని లిఫ్ట్ అడిగి వచ్చి ఉంటాడు సార్... అంతేనా!" అడిగాడు పళ్ళికిలిస్తూ నమ్మకంగా.

" కాదు తమరి బొంద! అక్కడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆఖరి బస్సు కూడా వెళ్ళి పోయి చాలాసేపే అయిపోవడంతో, విసిగి, వేసారి ఏ దారి లేదనుకున్నాక, కొద్దిసేపు బుర్రకి పదును పెట్టి ఆలోచించి ఓ పథకం అనుకున్నాడు. ఆ తరువాత, కొద్దిసేపటికి అటూ, ఇటూ చూసి ఒక్కసారిగా గుండె పట్టుకుని, లబో, దిబో అంటూ కింద పడి విలవిల్లాడిపోతూ గిల గిలా ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకున్నాడు. దాంతో అక్కడున్న ఆర్టీసీ సిబ్బంది అతని ఇబ్బంది గ్రహించి, అంబులెన్స్‌కి ఫోన్ చేశారు. అది వచ్చి అతన్ని ఎక్కించుకుని, కొంత ప్రథమ చికిత్స అందించి, మిగతా అత్యవసర వైద్యం కోసం పట్నం హాస్పిటల్‌కి తీసుకువచ్చింది. ఆ అంబులెన్సు ఆగి ఆగగానే, శేఖరం కుదుట పడ్డట్టు కళ్ళు తెరిచి, 'నేను ఎక్కడ ఉన్నాను. అది గుండె నొప్పేమో అని భయపడ్డాను. కానీ అది ఛాతీ నెప్పే. తిన్నది అరక్క , అరకం చేసి అలా నొప్పి వచ్చింది. ఇది నాకలవాటే"... అని అంబులెన్సు దిగి ఇంటికి నడిచి వెళ్ళిపోయాడు. అలా అతను వేసిన పథకం పారింది. అదీ జరిగింది. నువ్వు దగ్గరగా కూడా చెప్పలేకపోయావు. కనుక ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావ్ చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా" అనుకుంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

**అనుబంధ పుస్తకం మీ కోసం**

19 వ పేజీ నుండి 34 వ పేజీ వరకు పేజీలు బయటకు లాగి 34వ పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి. మడిచిన దగ్గర పిన్ కొట్టి పైన కట్ చేస్తే, 32 పేజీల ఒక పుస్తకం తయారవుతుంది.

**కార్టూన్ల గ్రంథాలయం మీ ఇంట ఏర్పరచుకోండి!**

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం




బుక్‌స్టాల్ వద్ద నిద్రమానుకుని నిరీక్షించకండి...
హాస్యానందంకి చందాదారులుగా చేరండి!
పత్రిక సరాసరి మీ గుమ్మంలోకే వస్తుంది!!

ఒక్కేడాదికి జస్ట్ 300 రుపీస్.... రెండేళ్ళకి ఓన్లీ 500 రుపీస్!

జీవిత చందా 5000 రుపీస్


G Pay Or PhonePe 9849630637



HASYANANDAM #8-215/4,
Near Ramalayam, YERRABALEM-522 503, Amaravathi.
Ph: 9849630637. email:hasyanandam.mag@gmail.com




# లోపల్లి ఆనంద్ కార్టూన్లు



హాస్యానందం
అనుబంధం

# సెల్ఫీ



**పేరు** : తోపల్లి ఆనంద్

**జన్మస్థలం** : రాజమండ్రి

**కుటుంబం** : తల్లి, తండ్రులు–శ్రీమతి సూర్యకళ, శ్రీ బ్రహ్మానందం గార్లు, భార్య–శ్రీమతి సుభద్ర, కుమారుడు–చి. కృష్ణ చైతన్య, కోడలు– లలిత, మనవలు –సాత్విక్, రుద్విక్.

**చదివింది/ చేసింది :** M.A.LL.B., Andhra Bank Manager (retired)

**తొలి కార్టూన్:** 1977 వ సంవత్సరం ఆంధ్ర భూమి వీక్లీ ద్వారా నా మొదటి ప్రచురణ.

**ప్రచురించిన కార్టూన్లు :** దాదాపు 6,000 పై చిలుకు కార్టూన్లు అన్ని వార, మాస పత్రికలు– ఆంధ్రభూమి, ఆంధ్రప్రభ, విపుల, నవ్య, హాస్యానందం, గోతెలుగు, సహరి, 64 కళలు (web magazines)

**కార్టూన్స్ పుస్తక ప్రచురణ:** 'హాస్య విపంచి' స్వీయ కార్టూన్ సంకలనం–ముఖచిత్రం శ్రీబాపుగారు. 1983లో విడుదలై అన్ని ప్రముఖ గ్రంథాలయాలలో స్వీకరించడం జరిగింది.

**బహుమతులు/ప్రశంసలు:** ఆంధ్ర భూమి, ఆంధ్ర ప్రభ, ఆంధ్ర బ్యాంకు వారిచే ప్రశంసలు, క్రోక్విల్ అకాడమీ రాష్ట్రస్థాయి కార్టూన్ పోటీలలో ప్రథమ బహుమతి, వెంకట్ అవార్డ్స్, విశాఖ సంస్కృతి(2017) కన్సొలేషన్ బహుమతి, హాస్యానందం–డయాబెటిక్స్2019–ప్రథమ బహుమతి, జాగృతి వీక్లీ 2020– ప్రథమ బహుమతి. మల్లెతీగ– కన్సోలేషన్ బహుమతి,

**కార్టున్ ప్రదర్శనలు :** గతంలో తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన తెలుగు మహాసభలో, హర్టూనిస్టు గ్రూప్–ఐఐసీ –బెంగళూరు వారి కార్టూన్ ప్రదర్శనలలో.

**ఆశయం** : కార్టూన్ రంగంలో మరింత కృషి చేసి, భవిష్యత్తులో ఫోటోషాప్ వంటి ప్రక్రియలో పట్టు సాధించి మరిన్ని కార్టూన్ల ద్వారా అందరి ప్రశంసలు అందుకోవాలన్నది నా ఆశయం.


**కృతజ్ఞతలు** : కార్టూనిస్టుల పాలిట కల్పతరువు శ్రీ రాము (హాస్యానందం) గారికి ప్రత్యేక కృత్జతలు.నా కార్టూన్లు ప్రచురించిన పత్రికాధిపతులకు, నాకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న మిత్రులందరికి ధన్యవాదములు


**మీ తోపల్లి ఆనంద్.**











"షుగర్" తగ్గించుకోవాలన్న తాపత్రయంలో ఎవరేది చెబితే అది, టీవీ ప్రకటనల్లో చెప్పిన మందులన్నీ తెప్పించి వాడి, ఇదిగో చివరికి ఇలా తయారయ్యారు డాక్టర్!!
డా.విస్సినాథం.MBBS
తోపల్లి ఆనంద్


A to Z
A to Z GATED COMMUNITY
Amenities Available
•SWIMMING POOL
•HYPER MARKET
•CLINIC
•MEDICAL STORES
•GYM & YOGA CENTRE
•SALOON (MEN & WOMEN)
•GOLF CLUB & PLAY GROUND
•CLUB HOUSE
•WALKERS PARK
అన్ని సౌకర్యాలూ బాగానే ఉన్నాయి. ఓ శ్మశాన వాటిక కూడా ఏర్పాటు చెయ్యకపోయారా?
Swimming Pool
తోపల్లి ఆనంద్




కొబ్బరికాయ కొట్టడానికి రాయి తెచ్చుకోమని లక్షసార్లు చెప్పా, కాయ పగల్లా! అద్దెకొంప "టైల్స్" పగిలాయి!
తోపల్లి ఆనంద్


ఎంత సరదా అయితే మాత్రం ఒకరికో, ఇద్దరికో సంచితో బియ్యం పోసి ఫోటోలు దిగి వెళ్లిపోవాలి గాని, రోజంతా మీరే "పంపిణీ" చేస్తానంటే ఎలా సార్!
ప్రజా పంపిణీ పథకం - 2020
తోపల్లి ఆనంద్


"కుట్లు-అల్లికల్లో" నాకు డిప్లొమా వుంది డాక్టర్! ఆపరేషన్ అయ్యాక కుట్లు వేసే అవకాశం నా కివ్వండి..ప్లీజ్!!
DIRECTOR


కంగారు పడకండి బావగారూ! మీ సంబంధం ఖాయం! అబ్బాయి షుగర్ స్పెషలిస్ట్ కాబట్టి ఫార్మల్ గా టెస్ట్ చేసుకుంటున్నాడు, అంతే!
DR. MADHU DIABATOL






"టేక్" అయిపోయిందన్న విషయం తెలుసు, మేమిద్దరం "అదరామృతం" గ్రోలుతున్నా మంటున్నారు సార్!!
DIRECTOR



మీరు వూళ్ళో లేని నెల్రోజులు అయ్ గారి మీద ఓ కన్నేసి ఉంచాలి, అంతే కదా! మీరు ధైర్యంగా వూరెళ్ళండి! నే చూసుకుంటా!
NEWS



డూప్లికేట్ పట్టా పాస్ బుక్ కావాలంటే "రాజధాని ఆఫీస్" కి
వెళ్ళమన్నారయ్యా! ఆ మూడు బస్సుల్లో ఏ బస్సు
ఎక్కమంటారు?
NO. 5 - NO. 6 - NO. 7
BUS COMPLEX
Thopalli ANAND


పెద్దయ్యగారు పోయాక, అమ్మగారి పేర్న రాసిన ఇల్లు, నగ నట్రా, చెంబూ
తప్పేలా అన్నీ వారసులమంటూ పంచేసుకున్నారు, ఇప్పుడు అమ్మగార్ని
ఎవరు తీసుకెళ్తారంటే ఉలకరు, పలకరేంటి బాబూ??
తోపల్లి ఆనంద్


మీరొచ్చేసినా కార్యక్రమం మొదలు పెట్టలేక పోతున్నాం సార్!
ప్రెస్ వాళ్లు, ఫోటోగ్రాఫర్ 'ట్రాఫిక్ జాం' లో ఇరుక్కున్నారట!
వాళ్ళు వచ్చేదాకా ఆగక తప్పదు మరి
మంత్రి గారి విదేశీ పర్యటన అభినందన సభ.
ALL ARE WELCOME
Thopalli ANAND


అమ్మగారికి బొత్తిగా ఎక్సర్సైజ్ లేదు, వాకింగ్
కూడా మానేసారంటూ, అయ్యగారు ఇవన్నీ చేసి
తీసుకురమ్మని ఆర్డరిచ్చారమ్మా!!
డా. విశ్వనాధం MBBS NATURE CURE
తోపల్లి ఆనంద్


మన ఆస్పత్రికి చెడ్డపేరు రాకుడదని "చైర్మన్" గారు ఆపరేషన్ టేబుల్ దగ్గిర "సూది, దారం" తప్ప కత్తెరలు, వగైరా..వుంచోద్దని ఆర్డర్ వేసారు సార్!!
NEWS కడుపులో కత్తెర డాక్టర్ల నిర్లక్ష్యం


మా మేనేజర్ యం.ధర్మరాజు గారు మంత్లీ టార్గెట్స్ పెట్టారు! ప్రతి నెలా రెండు కేసులయినా మీ ఆస్పత్రి నుండి వచ్చేట్టు చూడండి డాక్టర్! మీ ఋణం వుంచుకోము!!
డా. పరధ్యాన్నం. యం. ఎస్.
సర్జన్
హార్ట్ అండ్ హార్ట్ హాస్పిటల్




ఈ 'ఆన్లైన్' క్లాసుల వల్ల మనకేం లాభంరా?
మనం తప్పులు చేసినా టీచర్లు కొట్టలేరు, పైగా గోడకుర్చీలు, పనిషమెంట్లు వుండవురా!


అందరి ఇళ్ళకి వెళుతూ బైట తిరుగుతూ ఉంటావ్, ఈసారి 'దసరా మామూలు' కింద ఈ మాస్క్, శానిటైజర్ బాటిల్ ఇస్తున్నానోయ్!
POST



సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భర్తగా దొరికాడని సంబరపడ్డా!
ఎంతసేపూ ల్యాప్‌టాప్‌తో పర్యు, ఫోన్లు.. ఊ...
నాతో సరదాగా గడపడానికే 'టైం లేదు'!
తోపల్లి ఆనంద్


అవునాసర్! ప్రెస్ మీట్‌లో 'డ్రగ్స్' తీసుకుంటున్నానని చెప్పా!
కోవిడ్ ఇమ్యూనిటీ కోసం ఆయుర్వేద, హోమియో డ్రగ్స్
తీసుకోవడం నేరమా ?
చిత్రాంగి - సినీ నటి
ANTI DRUG SQUAD
తోపల్లి ఆనంద్




డా. దంత మంజేష్
బి.డి.ఎస్.
కరోనా భయంతో 'మాస్క్' తీయనంటున్నారు,
మరి మీ 'పిప్పి పన్ను' నేనెలా చూడగలను??
తోపల్లి ఆనంద్


మీ ఇంటికే వచ్చి 'ఫ్రీగా క్షవరం' చేస్తాం, అని సెల్ ఫోన్ మెసేజ్
వస్తే నమ్మి మీ బ్యాంక్ కార్డు నంబరు, ఓటీపీ వివరాలు చెప్పేశారు!
క్షవరం మాటెలా వున్నా వాడెవడో క్షణాల్లో యాభై వేలు డ్రా చేసేసాడు!
తోపల్లి ఆనంద్


తాతయ్యా! ఆఫీస్ లోకి వెళ్ళేముందు 'శానిటైజర్' తో చేతులు క్లీన్ చేసుకుంటే చాలు!
PENSION OFFICE
ZONE - I
ఆఫీస్ లోకి వచ్చేముందు శానిటైజర్ వాడండి
PENSION
GOVT.


వలస కూలీలం సారూ! పనుల్లేక, వూరికిపోతేము! మమ్మల్ని కూడా 'క్వారంటైను' చేయండయ్యా, పస్తు యుండక్కల్లేదు!
హాస్పిటల్ - క్వారంటైను వార్డులకి దారి ---------->





నాన్నా! ముక్కు, మూతి పూర్తిగా కవర్ చేసేలా 'కరోనా మాస్కు' కట్టుకోవాలని చెప్పావుకదా, మరి జనాలెవరూ సరిగ్గా పెట్టుకోరేంటి?
MARKET COMPLEX


మా చెల్లెలి కొడుకు పెళ్ళికి ఏ చీర కట్టాలా, ఏ నగ పెట్టుకు వెళ్ళాలా అని అనుకుంటుంటే ఇదేవిటండీ వాట్సప్ లో శుభలేఖ పెట్టి తెలియ చేస్తున్నాం, 'స్టే హోమ్ అండ్ స్టే సేఫ్' అని ప్రింట్ చేశారు?


కోవిడ్ 19 అంటారట, కరోనా కి మందు తేవటండీ అన్నావు..
చూడు... మందు సంపాదించా !!
తోపల్లి ఆనంద్



మీ శిష్యుడు 'దగ్గు,జులుబు' తో బాధ పడుతూ రాత్రి ఇంటి కొచ్చేసారు! తగిన జాగ్రత్తలు తీసుకొంటూ, ఇంటి దగ్గిరే వుండి 'తపస్సు' చేసుకొంటానని మీకు చెప్ప రమ్మన్నారు స్వామీ!
తోపల్లి ఆనంద్


ఇంట్లో 'శానిటైజర్' నిండుకుంది, కాస్త ఇందులో పోసి ఇవ్వమ్మా! ఆయన తేగానే తిరిగిచ్చేస్తా!
తోపల్లి ఆనంద్



మీకు 'కరోనా' పూర్తిగా తగ్గాక 'ప్లాస్మా' దానం చేయిస్తానని హాస్పిటల్ డాక్టర్ గారికి మాటిచ్చాను! రెండు రోజుల్లో వస్తారని చెప్పనా?
తోపల్లి ఆనంద్



కరోనా వచ్చి తగ్గిన జీవిత ఖైదీని! ఓ మంచిపని చేశానన్న
తృప్తి కోసం 'ప్లాస్మా' దానం చేద్దామని వుంది సార్!
CENTRAL PRISON
777
తోపల్లి ఆనంద


వాడికి రాత్రి భోజనం రుచి, వాసన తెలియటేదట!
'కరోనా' వచ్చిందేమోనని బయపడి నా సెలతో
కోసం ఇలా రావాలని ట్రై చేస్తుంటే మీరొచ్చారు!
తోపల్లి ఆనంద



లాక్ డౌన్లో మన టీవీ సీరియల్ 'హీరోయిన్' కొవ్వు చేసినట్టుంది!
ఈ అమ్మాయిని తల్లి క్యారెక్టర్ లోకి మార్చి, వేరే హీరోయిన్ని బుక్ చేయనయ్యా!
Asst .Director TV Script
Director TV 22
తోపల్లి ఆనంద


పెళ్లికొడుక్కి 'దగ్గు, జుబుబు' వుందిట! "ఎందుకైనా
మంచిది 'తాళి', వెనక నుంచే కట్టించండి, తర్వాత
ముందుకు తిప్పుకుంటా నాన్నా" అంది అమ్మాయి!!
తోపల్లి ఆనంద


భలే వారయ్యా మీరు, "క్యాబ్" గురించి నాకెందుకు తెలియదూ! ఓలా, ఉబర్ క్యాబ్ లు ఎప్పుడు ఫోన్ కొడితే అప్పుడు, ఎక్కడికంటే అక్కడికి తీసుకెడతారు!!



అవతల 'ముహూర్తం' టైం అవుతూంటే,
చిన్నప్పుడు 'డ్రోన్' చూడలేదంటూ ఎంతసేపయ్యా
బాబూ నీ ఆటలు?




"నేనూ చిన్నప్పుడు ఫుట్ బాల్ ప్లేయర్ని" అంటూ
పిల్లలు ఆడుకుంటుంటే మధ్యలో వెళ్లి ఫుట్బాల్ని
బలంగా కాలితో తన్నారన్నమాట!
DR. PARAVASAM M.S
ORTHO SPECIALIST


ధర్మప్రభువులు! మార్కెట్ కి వచ్చినపుడల్లా
"ధర్మం" చేస్తారు, తవరి సెల్ నెంబర్ ఇస్తే నా
కస్టమర్ల లిస్టులో ఎక్కిస్తా!!
MARKET





నా కెంతో ఇష్టమైన పండగ 'దీపావళి'! ఆ రోజు చిచ్చుబుడ్లు, మతాబులు, తారాజువ్వలు, కాకర పువ్వొత్తులు అన్నీ వెల్పిస్తాను!
..... కానీ అగ్గి పెట్టే కాలుస్తాను!
చంపక మాల - సినీనటి.




'పులి' ఈ ఇంట్లో దూరిందని రూఢీగా కబురొచ్చిందా?
అయ్ బాబోయ్.. ఆడు నా బామ్మర్ది వీర్రాజండీ!
'దసరా పులి వేషం' కట్టి తెల్లారకట్ల వచ్చి అట్నే తొంగున్నాడండీ!
న్యూస్
ఎట్టకేలకు 'పులి' జాడ గుర్తించిన అటవీ సిబ్బంది!


మొన్న షుగర్, బీపీ ఎక్కువైనప్పుడు డాక్టర్ గారు వత్తిడికి లోనవద్దు, కన్నీళ్లు, కావేశాలు వున్న సీరియళ్ళకి దూరంగా ఉండమన్నారా? మళ్ళీ ఎందుకా ఏడుపు?



మావారు తన ఆఫీసులో పనిచేసే అమ్మాయితో విహరిస్తున్నారని
తెలిసింది... ఆయన్ని ఆ 'ప్రేమలోకం' నుండి మీ సన్యాసి లోకం
లోకి దారి మళ్ళించి పుణ్యం కట్టుకోండి స్వామీ!


ఆటలో మంచి ప్రావీణ్యం వుంది! గెలుపే లక్ష్యంగా
ఆడతానని రెస్యూమ్ లో రాశారు, ఇంతకీ ఏ ఆట..?
'పేకాట'
INTERVIWS
Sports & Fitness Equipment
(Marketing division)





తెల్లారకట్ట 'అప్పగింతలయ్యాక' ప్రయాణం చేసి
రావడం కదా, అమ్మకి కళ్ళుతిరిగినట్టున్నాయి!
సమయానికి 'పెళ్ళిబుట్ట' ఉండబట్టి సరిపోయింది!



నిజమే! ఈ లోకం దృష్టిలో మా అత్తయ్య, మావయ్య ఇద్దరూ
'మహానుభావులే'! కానీ వాళ్ళు నన్నెంత టార్చర్ పెట్టారో
ఎవరికీ తెలియదు!


మీ అందరికీ 'మంత్రి పదవులో, కార్పొరేషన్ చైర్మన్లు గానో నియమించాలనుకున్నా! కానీ కొన్ని అనివార్య పరిస్థితుల్లో 'యు' టర్న్ తీసుకోవాల్సి వచ్చింది!
తోపల్లి ఆనంద్


బంగారంలాంటి సంబంధం! అబ్బాయికి హైదరాబాద్ లో ఉద్యోగం! పైగా 'స్విమ్మింగ్ లో గోల్డ్ మెడలిస్ట్! అమ్మాయికి భవిష్యత్తులో ఏ ఇబ్బంది ఉండదు!
తోపల్లి ఆనంద్





'మాస్క్' వేసుకున్న భక్తుల చేతిలో శానిటైజర్ వేసి గుళ్ళోకి పంపించమంటే అదికూడా గిన్నెలో పోసుకుని ఉద్ధరిణి తో వేస్తున్నా రేమిటి ??
తోపల్లి ఆనంద్


బూట్లు ఎక్కడపడితే అక్కడ వదలడం కాదండీ! 'పార్కింగ్' లో పెట్టుకోండి! వెళ్ళేటప్పుడు నాకు రెండు రూపాయలు ఇచ్చి వెళ్ళండి!
P
PARKING FOR FOOT WEAR
పాదరక్షలు ఉంచు స్థలము



ఇప్పుడే పుట్టిన మీ బాబు ఎంతకీ ఏడుపు ఆపట్లేదు సార్! ఓ సారి మీ 'స్మార్ట్ ఫోన్' ఇస్తారా!
LABOUR ROOM
NO ADMISSION
WOMENS HOSPITAL
ఆపల్లి ఆనంద


ఒరే రాముడూ! మంచికి చెడుకి, పండుగలకి పబ్బాలకి, ఎన్నికలు, ఊరేగింపులు, మీటింగుల్లో వాయించి, వాయించి చేతులరిగిపోతున్నాయి గాని మనకి మిగిలి వచ్చిందేం లేదురా!
ఆపల్లి ఆనంద




యువరానర్! గత ఇరవై ఏళ్లుగా కొలిక్కి రాని కేసులో వెంటనే 'ప్రత్యక్ష సాక్షుల్ని' పిలిపించమన్నారుగా, వచ్చేసారు!
ఆపల్లి ఆనంద



ముందే చెబుతున్నా! నెల నెలా నాకొచ్చే 'జీతం' మొత్తం మా నాన్న తీసుకున్న హౌసింగ్ లోన్‌కి కట్టేస్తా! మీకేం అభ్యంతరం లేదు కదా!
ఆపల్లి ఆనంద


'స్కానింగ్' ఒక తలకే చేయడానికి ఫెసిలిటీ వుందంటే వినడంలేదు సార్! పైగా చాల దూరంనుంచి వచ్చాను, మళ్ళీ, మళ్ళీ రాలేనంటున్నాడు !!
DR. PT. SCAN
BRAIN SPECIALIST
తోపల్లి ఆనంద్


ఆపరేషన్ చేయడానికి అంగికారపత్రం సంతకం పెట్టాలికాని, రోజూ "స్పాన్జీ బాత్" ఇవ్వడానికి నా అంగీకారం అవసరం లేదా??
BED NO. 9
తోపల్లి ఆనంద్

Fold here


కంగారు పడకండి బావగారూ! మీ సంబంధం ఖాయం! అబ్బాయి షుగర్ స్పెషలిస్ట్ కాబట్టి షార్మక్ గా టెస్ట్ చేసుకుంటున్నాడు, అంతే!
DR MADHU DIABATOL
తోపల్లి ఆనంద్


అధికార పక్షం లో చేరాలా, లేక ప్రతిపక్షంలోనే ఉండాలా అన్న విషయం మీద సార్ ఇప్పుడే నిర్ణయం తీసుకోబోతున్నారు!
తోపల్లి ఆనంద్

# శ్రీగుదిబండి వెంకటరెడ్డి నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

శ్రీగుదిబండి వెంకటరెడ్డిగారు హాస్యానందంతో కలిసి నిర్వహించిన కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం ది.18-03-2021న,హైదరాబాద్‌లో శ్రీ కె.వి.రమణాచారిగారి క్యాంపు కార్యాలయంలో జరిగింది.

ఈ సభలో 'కుటుంబం' కవితా సంకలనం శ్రీ రమణాచారిగారు విడుదల చేశారు.

ఆయన మాట్లాడుతూ-" ఈ కార్టూన్ పోటీల బహుమతి వచ్చే సంవత్సరం నుంచి పదివేలకు పెంచండి" అని వెంకటరెడ్డిగారికి విన్నవించటం, ఆయన సంతోషంగా అంగీకరించడం జరిగింది.

ఈ సంవత్సరం ప్రత్యేక బహుమతి పొందిన ఐదుగురు కార్టూనిస్టులకు శ్రీ చిల్లా రాజశేఖరరెడ్డి గారు ఆ బహుమతిని వెయి రూపాయలుగా అందజేశారు.

శ్రీయుతులు కె.వి.రమణగారు, చిల్లా రాజశేఖరరెడ్డిగారు, లంక లక్ష్మీనారాయనగారు, బ్నింగారు, హాస్యానందంరాముగారు పాల్గొన్న ఈ సభ ఆద్యాంతం ఆహ్లాదంగా సాగింది.





## ప్రముఖ రచయిత్రి గోవిందరాజు సీతాదేవి స్మారక కార్టూన్ పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం







ప్రముఖ రచయిత్రి గోవిందరాజు సీతాదేవి స్మారక కార్టూన్ పోటీల విజేతలకు ది.6-03-2021న, నెల్లూరులోని టౌన్ హాల్ రీడింగ్ రూంలో బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. గోవిందరాజు సీతాదేవి సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఆమె కుమార్తె గోవిందరాజు సీతాదేవి నిర్వహించిన ఈ పోటీల్లో విజేతలుగా జెన్నా, డా॥ పూతేటి, రామ్‌శేషు, శ్రీధర, పైడి శ్రీనివాస్, జై దాస్, విజయ్‌లు నిలిచారు. విజేతందరికీ జ్ఞాపికలు అందజేసి, శాలువలతో సత్కరించారు శ్రీమతి సుభద్రాదేవిగారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పై కవితాగోష్ఠి నిర్వహించారు.




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మాచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక కారు దగ్గరకు వెళ్ళిన సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది.

ప్రస్తుతం...

**ఫ్రిజ్ లో నుండి మస్టర్డ్ సాస్ బాటిల్ తీస్తూ మళ్ళీ చెప్పసాగాడు.**

**"నా భార్యది ఒక టిపికల్ మెంటాలిటీ మేడం. మనం అవును అంటే... తను కాదు అంటుంది. మనం ఏం చెప్పినా సరే దానికి వ్యతిరేకంగా వాదిస్తూ ఉంటుంది. అవి రాజకీయాల నుండి మొదలుపెట్టి, ఇంట్లో చేసే కుకింగ్ వరకు అన్నింటిలో... వ్యతిరేకంగా వాదిస్తూ ఉంటుంది."**

**"అంటే?"**

మైఖేల్ ఆమె చేతికి మంచి నీళ్ల బాటిల్ ఇస్తూ, కొనసాగించాడు–

"శాండ్విచ్‌లో ఏ సాస్ కావాలి అని మిమ్మల్ని అడిగాను. మీరేం ఆన్సర్ ఇచ్చారు... రాంచ్ లో సోడియం ఎక్కువ ఉంటుంది కాబట్టి మస్టర్డ్ సాస్ వెయ్యి అని ఆన్సర్ ఇచ్చారు. ఇదే ఆన్సర్ నా భార్యకు ఇస్తే.. వెంటనే గూగుల్‌లోకి వెళుతుంది. రాంచ్ ఎందుకు మంచిదో, మస్టర్డ్ సాస్ ఎందుకు చెడ్డదో ఎవరో ఏదో రాసి ఉంటారు. అది పట్టుకొచ్చి.. రాంచే మంచిది, మష్టర్డ్ సాస్ చెడ్డది... అని మనకు నిరూపిస్తుంది. మనం పనికిమాలిన వాళ్లం అనే ఫీలింగ్ తెప్పించడానికి ప్రయత్నం చేస్తుంది. ఒకవేళ మనం, రాంచ్ మంచిది అన్నాం అనుకోండి. రాంచ్ ఎందుకు చెడ్డదో మనకు చెప్పడం మొదలు పెడుతుంది. మనం ఏం మాట్లాడినాసరే, దానికి వ్యతిరేకంగా ఆలోచిస్తూ... అడ్డంగా వాదిస్తూ ఉంటుంది."

"ఓహ్..." అంది రచన జాలిగా.

"ఇక షాపులో చూడాలి. నేను చికెన్ కొందమంటే... వద్దు మటన్ అంటుంది. చికెన్ ఎందుకు చెడ్డదో... మటన్ ఎందుకు మంచిదో... గూగుల్‌లో ఎవడో తలకు మాసిన వాళ్ళు రాసేవి చదివి... నాకు చెబుతుంది. పోనీ... అది గుర్తుంచుకొని, సరే మటన్ తిందాం... అని అన్నమనుకోండి. మటన్ కాదు... చేపలు తినాలి. అంటుంది. చేపలు ఎందుకు మంచివో, మటన్ ఎందుకు చెడ్డదో వివరిస్తుంది. అదీ...ఎవరెవరో ఇంటర్నెట్‌లో

ఏదేదో రాస్తుంటారు. అవన్నీ చదివి... చెబుతూ ఉంటుంది."

"పనికిమాలిన చెత్త చదవొద్దు.అని చెప్పాల్సింది!" అంది రచన.

"అదీ అయ్యింది. చెప్పాను. ఆ రాసిన వారు పనికిమాలిన వాళ్లు కాదని, గొప్పవారని..వాళ్ల బయోడేటా మొత్తం నాకు చెబుతుంది. వాదన... వాదన... వాదన..! వాదించాలి. ఇక ప్రతిదానికీ వాదిస్తుంటే నా పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. నేను వాదిస్తుంటే నాకు మనశ్శాంతి ఉండదు. పోనీ భరిద్దామా అంటే చిరాకు వచ్చేది.

ఇక ఒకరోజు.. ఒక టీవీ ప్రోగ్రాం మీద ఇంట్లో పెద్ద వాదన అయ్యింది... ఒక ఛానల్‌లో... ఒక డాన్స్ పోటీ వస్తుంది. ఇద్దరం చూసేవాళ్ళం.

నాకు ఒక డాన్సర్ నచ్చాడు.

ఆమెకు మరొకడు నచ్చాడు. ఇక దానిపై వాదోపవాదాలు. నేను డాన్స్ నేర్చుకున్నాను. డాన్స్ చేయడంలో, చేయించడంలో నాకు అనుభవం ఉంది. కనీసం ఆ అనుభవానికి కూడా విలువ ఇవ్వదు.

నేను ఎన్నిసార్లు చెప్పినా సరే వినదు. వాదన. ఎంతసేపు హక్కులు... వాదనలు. అరే! నా భర్తకు ఈ రంగంలో కనీసం అనుభవం ఉంది...కాస్త ఐనా ఆ అనుభవానికి గౌరవాన్ని ఇచ్చి విందాం.. అనే చిన్న ఆలోచన లేదు."

ఇక విడాకులు తీసుకోవాలనే ఆలోచనా ఆమెకే వచ్చింది. ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. చాలా పెద్ద లాయర్ ను కలిసింది. నాకు విడాకుల నోటీస్ పంపింది.

నా డబ్బులో 80% ఆమెకే రావాలని చాలా తెలివిగా, పకడ్బందీగా పంపింది ఆ నోటీస్. లాయర్ ఫిలిప్స్... పేరు వినే ఉంటారు." అన్నాడు మైఖేల్.

"అయ్యో వినకపోవడం ఏమిటి. లాయర్స్ పార్టీలు అయినప్పుడు చూస్తాను కదా. ముసలాయన కదా? తెల్ల జుట్టు... గద్ద ముక్కు, పొడవాటి కళ్ళు...కోతిని కుక్క అనీ..కుక్కను కోతి అనీ నమ్మించగలడని చెబుతుంటారు."

"ఆ... ఆ లాయరే. ఇక నా ఫ్రెండ్ ఒకడు



సజెస్ట్ చేస్తే నేను మీ భర్త దగ్గరికి వచ్చాను. మీ భర్త చాలా తెలివైన లాయర్. నేను నా భార్యకు ఒక్క పైసా కూడా ఇవ్వకుండా విడాకులు సెటిల్ అయ్యాయి.''అన్నాడు మైఖేల్, ఆమెకు శాండ్విచ్ అందిస్తూ.

"అది సరే... మరి ఈ కిడ్నాపులు ఏంటి?" అంది రచన.

"పోలీసులకు చెప్పనని చెప్పారు. గుర్తుంది కదా?"

"ఒట్టేశాను. అది కూడా గుర్తుంది కానీ చెప్పు!"

"నిజానికి నేను ఒక కొరియర్ సంస్థలో... కొరియర్ డెలివరీ ఏజెంట్‌గా పనిచేసేవాడిని. ఇక రోజూ నా పెళ్లాంతో గొడవలు అవి భరించలేక ఎప్పుడూ మానసిక ఒత్తిడితో సత మతం అయ్యేవాడిని. ఇక మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు... తప్పులు చేయడం కూడా సహజం కదా. అదే జరిగింది. ఒక రోజు తప్పుగా కొరియర్ డెలివరీ చేసాను. దానితో ఉద్యోగం పోయింది. ఇక అప్పటి నుండి ఎంత ప్రయత్నం చేసినా ఉద్యోగం దొరకలేదు.

ఒక కారు షెడ్ లో పనికి కుదిరాను. కష్టపడి పనిచేసేవాడిని. ఒక రోజు, ఒక కారు రిపేర్ చేస్తుంటే నా ఎడమకాలికి ఒక ఐరన్ రాడ్ తగిలింది, అప్పటి నుండి నేను కారు కిందికి బెండ్ అయ్యి పని చేయలేకపోయాను.

ఆరు నెలలు బెడ్ మీదే ఉన్నాను. ఇక,





మా వంశపారంపర్యంగా వస్తున్న ఊబకాయం సమస్య ఒకటి. అప్పటి వరకు రెగ్యులర్ గా జిం లో వర్కౌట్లు చేసేవాడిని. అది మానే యడంతో... మళ్ళీ బరువు విపరీతంగా పెరి గాను. ఇక ఏం చేస్తాను. చివరకు మిగిలింది నేరపు దారి. అదీ... నేనెవరినీ చంపను. కొట్టను. కేవలం కిడ్నాపుల్లో సహాయం చేస్తుం టాను. అంతే."

ఈలోపు ఎవరో తలుపు తట్టారు.

మైఖేల్ వెళ్ళి కీ-హోల్ లో నుండి చూసాడు. తలుపు అవతల ఒక పోలీస్ నిలబడి ఉన్నాడు.

✦ ✦ ✦

రాఘవరావు భార్య సంజీవని, చందును బాగా గమనిస్తోంది.




పెళ్లి వయసు వచ్చిన అమ్మాయి ఇంట్లో ఉందంటే, తల్లిదండ్రులకు కాస్త యోగ్యుడైన ఏ అబ్బాయి కనిపించినా వివరాలు కనుక్కో వడం సహజం.

చందు వివరాలు అడగాలని ఉంది కానీ, ఓ పక్క లాయర్ రామం భార్య కనిపించక బాధ పడుతుంటే ఈ సమయంలో అడగడం సరికాదని ఆగింది.

ఐతే లాయర్ రామానికి, సౌమ్య తండ్రి ఫోన్ చేయడంతో రామం, కాల్ మాట్లాడటానికి లాన్ లోకి వెళ్ళాడు.

హమ్మయ్య ఇప్పుడు అడగొచ్చు అను కుంటూ- "నువ్వు ఏం చేస్తున్నావ్ బాబు?" అంది.

"సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నానండీ!" అన్నాడు.

"ఎక్కడ ఉంటావ్ బాబు?"

"దగ్గరే అండీ!"

"పెళ్లీగిళ్ళీ ఏమైనా అయ్యిందా బాబూ నీకు?"

"గిల్లి అంటే ఏంటో తెలీదు గానీ... పెళ్లి మాత్రం కాలేదండీ!" అన్నాడు.

ఆమె నవ్వి-"ఎవరినైనా ప్రేమించావా?" అంది.

'నా పర్సనల్ విషయాలు.. నీకెందు కమ్మా!' అని మనసులో అనుకుంటూ...

"లేదండీ..." అన్నాడు.

"పెళ్ళీ చేసుకోలేదు.. ఎవరినీ ప్రేమించ

లేదు... అంటే, ఏ రాం-గోపాల్ వర్మ లాంటి వాళ్ళు చెప్పే పెళ్లి చేసుకోకు అనే తిక్క ఫిలాసఫీ ఏమైనా యూట్యూబ్‌లో వింటున్నావా?" అంది.

"అబ్బే! అదేం లేదండీ! చేసుకుంటాను."

"మీ అమ్మానాన్న ఎక్కడుంటారు బాబూ?" అంది

"భారతదేశంలోనే అండీ!"

"అదే ఎక్కడ ఉంటారు బాబూ?" అంది.

"తెలుగు రాష్ట్రంలోనే అండీ."అన్నాడు.

"అంటే..ఎక్కడ బాబూ?"

చందు ఆమె వంక విచిత్రంగా చూసాడు.

"అంటే..ఆంధ్రలో ఉంటారా, తెలంగాణా లో ఉంటారా అని..మా అమ్మ ప్రశ్న!" అంది ఇందు నవ్వుతూ.

"ఆంధ్ర!" చెప్పాడు.

"అంటే...తెలంగాణాలో కాదా బాబూ?" అంది విచారంగా.

ఇవేం ప్రశ్నలురా బాబూ అనుకున్నాడు చందు.

"కంగారు పడకండి. మా నాన్నగారు తెలంగాణ నార్త్ హ్యూస్టన్‌కు అధ్యక్షుడు కదా, అందుకే అడుగుతోంది. ఐనా, దేశాలే దాటి వచ్చాం. తెలుగువాళ్ళందరం ఒక్కటే." అంది ఇందు.

"సరిగ్గా నేనూ మీలానే ఆలోచిస్తాను. కానీ..." అని తన తండ్రి గురించి చెప్పబోయి, ఆగిపోయాడు.




ఈ లోపు రామం వచ్చి చెప్పాడు-

"సౌమ్య తండ్రి చాలా ధైర్యవంతుడు. తన కూతురును కిడ్నాప్ చేసినందుకు,ఆ కిడ్నాపర్స్ ఏడుస్తుంటారని అంటున్నాడాయన."


"కూతురి ధైర్యం మీద, తండ్రికి ఆ మాత్రం నమ్మకం ఉండాల్సిందే!"అంది ఇందు తల్లి సంజీవని.

"సౌమ్య చాలా తెలివైన...చురుకైన అమ్మాయి. నిజంగానే ఆ కిడ్నాపర్స్ కు ఈ పాటికి ఝలక్ ఇచ్చే ఉంటుంది." అన్నాడు రామం.

✦ ✦ ✦

"పోలీసులు వచ్చారు!" చెప్పాడు మైఖేల్.

అప్పటి వరకు అతని కథ వినడంతో,




"నన్ను చూస్తే నిన్ను అరెస్ట్ చేస్తారేమో, నేను లోపలికి వెళ్ళి దాక్కోవాలా?" అంది.

'త్యాగశీలివమ్మా మహిళా... అను రాగశీలివమ్మా' అనే పాట మైఖేల్‌కు తెలిసే అవకాశం లేదు గానీ, దాదాపు ఆ భావన వచ్చేలా ఆమె వంక చూసాడు.

"చెప్పు! దాక్కోవాలా!" అంది.

"అవసరం లేదు మేడం." అనేసి, తలుపు తెరిచాడు.

నవ్వుతూ, "హాయ్!" అన్నాడు.

మైఖేల్ నవ్వుతూ అతని వంక చూసాడు.

"ఏంటి మైఖేల్! విడాకులు తీసుకున్నాక ఇంకా పెళ్ళి చేసుకోలేదా?"అడిగాడు పోలీస్.

"మీ భార్య మీరు విడాకులు తీసుకుంటే, వెంటనే పెళ్ళి చేసుకుంటారా?" అన్నాడు మైఖేల్.

"చేసుకున్నానుగా..." అన్నాడు.

"మీదంటే ప్రభుత్వ ఉద్యోగం. సగం జీతం మీ మొదటి పెళ్లాం పట్టుకు పోయినా, మిగతా సగం జీతం తో కాపురం చేయొచ్చు. మా లాంటి ప్రైవేట్ ఉద్యోగులు, కారు మెకానిక్కుల పరిస్థితి అది కాదు కదా?" అన్నాడు మైఖేల్.

లోపలి నుండి, వీళ్ళ సంభాషణ వింటున్న రచన తల కొట్టుకుంటూ...

'ఇంట్లో ఉన్నా ఈ మొగుళ్ళు-పెళ్లాలు విడాకుల గోల. ఇక్కడా ఇదేనా? ఏం అమెరికా రా బాబు!' అనుకుంది మనసులో. **(సశేషం)**



కథ

# వామ్మో... సినిమావోళ్లు!

బి.నర్సన్- 9440128169

**ఇం**ట్లోకి దోమలు చొరబడకుండా అన్ని బందోబస్తుల్ని మరోసారి తనిఖీ చేసి వచ్చి ముఖద్వారానికి అదనంగా బిగించిన జాలీ తలుపును మూసివేస్తూ బయటి సందడి ఏంటాని తొంగి చూశాడు నారాయణ.

తమ ఇంటి కాంపౌండ్ గోడనానుకొని ఉన్న రోడ్డు మీద ఓ ఐదుగురు ఏదో వస్తువు పోగొట్టుకొన్నట్లు పైకి కిందికి చుట్టుపక్కల శ్రద్ధగా చూస్తూ ఆయనకు కనబడ్డారు.

అరగంటైనా బయటివాళ్ల వెతుకులాట ముగియకపోవడంతో అసలు వీళ్లకిక్కడేం పని అనుకుంటూ వరండాలో లైట్ వేశాడు.

దీపపుపురుగుల్లా గేటు తీసుకొని లోపలికివచ్చారు వాళ్ళు.

నారాయణ జాలీ తలుపు తీసి బయటకు వచ్చి వేంటనే మూసి బయట దోమల బాధ పడలేక వారిని కూడా లోపలి రండని పిలిచాడు. నింపాదిగా లోనికి వచ్చి వాళ్ళు ముందుగదిలోని సోఫాల్లో ఆసీను లయ్యారు.

ఈ సీనంతా కిచెన్‌లోంచి చూస్తున్న సులోచన- ఎవరీ కొత్త ముఖాలూ... ఎంత దర్జాగా కూచున్నారు.. అనుకుని కిచెన్ లోంచే ఎవరీ శాల్తీలు అన్నట్లు భర్త వైపు చేయి ఊపింది.

ఎవరో తెలియదన్నట్లు కింది పెదవి విరుస్తు సమాధాన మిచ్చాడాయన.

చూస్తూ ఉండలేక సులోచన అందరికి గ్లాసుల్లో నీళ్లు తెచ్చి ఇచ్చింది. ఆబగా నీళ్లు తాగి వాళ్ళు సంతృప్తిగా ముఖాలు పెట్టి ఆలుమగల్ని కృతాజ్ఞతాపూర్వకంగా మార్చి మార్చి చూసారు.

ఖాళీగ్లాసును కింద పెడుతూ నిశ్శబ్దాన్ని బద్దలు కొడుతున్నట్లు ఒకాయన - "మేం సినిమావాళ్ళం" అన్నాడు.

సినిమాలు బాగానే చూసే సులోచన యాక్టర్లేమో అనుకోని వాళ్ళ ముఖాల్ని గుచ్చి గుచ్చి చూడసాగింది. అటువంటి దాఖలేవి ఆమెకు కనిపించలేదు.

వారి మాట అర్థమై కానట్లు నారాయణ తల ఎటో ఓ దిక్కు ఊపాడు.

"మా సినిమా పేరు వాల్ ఆఫ్ లవ్... అంటే ఓ యువ జంటకు పిట్ట గోడ దగ్గర ప్రేమ పుట్టి కథ అలా ముందుకు సాగుతుందన్నమాట. మీ ప్రహరీ గోడ మా కథకు తగ్గట్టుగా ఉంది. కెమెరా మూవ్ మెంట్‌కు సరిపోయే జాగా షూటింగ్‌కి తగిన డే లైట్... లొకాలిటీ బాగుంది. స్పెషల్లీ గోడ మరి ఎత్తుగా లేకుండా పాతబడి నేచురల్‌గా ఉంది." అన్నారు వారిలో ఒకాయన డైరెక్టర్ గా చేతులూపుతూ.

"మేం ఎత్తే కట్టుకున్నాం... ఈ మధ్య రోడ్ వేయడంతో పొట్టిదయింది. రోడ్ పనుల వల్ల దుమ్ము కొట్టుకుపోయింది. నీళ్లు కొట్టినా పోలేదు.' అన్నాడు నారాయణ.

"నో నో నో ... దాన్ని ముట్టకండి... అలాగే మాక్కావాలి. అవసరమైతే మేం దాన్ని మరింత దర్టీ చేస్తాం." అన్నాడు మరొకాయన.

ఆయన కెమెరామెన్ ఏమో.

"ఆర్నెల్లలో మా అబ్బాయి పెళ్లి ఉంది. ఇంటికి రంగులేయిస్తాం." అంది సులోచన.

"నెల రోజుల్లో మా పని పూర్తి చేసుకుంటాం.. ప్లీజ్ కోఆపరేట్ చేయండి.' ఈ మాట అన్న మనిషి బహుశ ప్రొడ్యూసరేమో.

"చాల లొకేషన్లు స్టడీ చేశాం... ఇంత కన్వీనియెంట్‌గా ఎక్కడా లేదు." అన్నాడు డైరెక్టర్ తీరుగా చేతులూపినాయన.

ఆలుమగలకు ఏమి అర్థం కావడం లేదు.

'మా అబ్బాయినడగాలి..వాడు బయటికెళ్ళాడు' అంది సులోచన లంగరేస్తున్నట్లు.

'ఫోన్ నెంబర్ ఈయండి...ఇప్పుడే మాట్లాడుదాం.' అని ఫోన్ బయటికి తీశాడొకాయన.

'వాడు ట్రాఫిక్‌లో ఉంటాడు. మేం చెబుతాం లెండి' అంది ప్రవాహాన్ని ఆపుతున్నట్లు.

'సరే... రేప్పొద్దునే వస్తాం!' అంటూ వినయంగా నమస్కరించి వెళ్లిపోయారు.

రేపు, ఎల్లుండి, ఇలా రోజులు, నెలలు గడిచి పోయినయి. సినిమావాళ్ళ జాడలేదు.

చూసి చూసి-'సినిమావాళ్ళే ఇంత!' అని సులోచన వాళ్ళ గురించి ఎంతో తెలిసినట్లు అనడంతో అంతా మన మంచికే అనుకున్నాడు నారాయణ.



అబ్బాయి పెళ్ళికి ఇంకా నెల రోజులుంది. ముందుగా ఇంటికి రంగులేయాలి అని పని వాళ్ళతో బేరం కుదుర్చుకున్నారు.

'రేప్పొద్దునే వచ్చి పని మొదలు పెట్టాలి' అని కొంత బయానా వారి చేతిలో పెట్టాడు నారాయణ.

తెల్లవారుతూనే ఇంటిముందు అలికిడి విన రావడంతో– 'రంగులవాళ్ళు వచ్చినట్లున్నారు సులోచనా!' అంటూ బయటికి వచ్చాడు నారాయణ.

తమ గేటు ముందు రోడ్డుపైన ఇరువై మంది దాకా లోకంతో తమకు పనిలేనట్లుగా ఎవరి పనుల్లో వారున్నారు. పెద్ద కెమెరా, మెరుపు కాగితాల పలకలు, ఓ వ్యాను కనబడ్డాయి. అంతా కొత్త కొత్తగా ఉందాయనకు.

నారాయణను చూడగానే ఆనాడు సినిమా వాళ్ళం అంటూ వచ్చినవారిలో ఒకాయన –

"గుడ్ మార్నింగ్ సార్! ఇవాళ మంచి ముహూర్తముంది... షూటింగ్ మొదలు పెట్టేశాం.." అంటూ ఎదురుగా వచ్చాడు.

'ఒక్క మాటైనా చెప్పకుండా..' అన్న నారాయణ మాట పూర్తికాకుండానే – "యాక్టర్ల, టెక్నీషియన్ల డేట్ల కోసం నానా యాతన పడ్డాం" అని మాటకు అడ్డం పడ్డాడాయన.

'మావాళ్లు కుర్చీలు తేవడం మరిచారు. నాలుగు కుర్చీలు ఇస్తే హీరో హీరోయిన్లు కూచుంటారు' అంటూ ఆయన ఇంట్లోకి పద మన్నట్లు నారాయణపై చేయి వేశాడు.

అసలు రంగులేసేవాళ్ళు ఏమయ్యారు అని ఆలోచించుకుంటూ నిద్రలో నడిచినట్లు ఇంటి లోపలికి వెళ్ళాడు నారాయణ.

బయట జరుగుతున్నదాన్నిఅయోమయంగా కిటికీలోంచి చూస్తున్న సులోచనతో –"వారికీ నాలుగు కుర్చీలు కావాలట" అన్నాడు.

సులోచన తల తిప్పకముందే– నారాయణ వెనుకాలే ఇంట్లోకి వచ్చేసిన సినిమాయన–

"యాక్టర్లను ఇంట్లోనే కూచోబెడదామండీ... వాళ్ళను బయట ఉంచితే మీకే న్యూసెన్స్‌గా ఉంటుంది" అన్నాడు.

వాళ్ళను సోఫాల్లో కూచోబెట్టినాయన– "నాలుగు వాటర్ బాటిళ్లు ఫ్రిజ్‌లో పెట్టండమ్మా" అంటూ వెళ్ళిపోయాడు.

ఇంతలో "షాట్ రెడీ ..షాట్ రెడీ.." అంటూ అరుపులు వినిపించాయి. గంతులు వేసుకుంటూ నటీనటులు లొకేషన్ వైపు పరుగులు తీశారు.

తెరిచి ఉన్న తలుపు మూసేసి నారాయణ రంగుల టీం లీడర్ కు ఫోన్ చేశాడు. చేయగా చేయగా కాల్ ఎత్తిన ఆయన నారాయణ మాట మొదలుపెట్టకముందే –"సార్! మేం పొద్దున్నే మీ ఇంటికి వచ్చినం! అక్కడున్నవాళ్ళు మమ్ముల్ని లోపలికి పోనీయలేదు. మాకు ఈ ఇంట్లో నెల రోజుల పని ఉంది. ఆ తర్వాతే మీ పని అన్నారు" అన్నాడు.

బయటనుంచి ఎవరో తలుపు కొడుతున్నారు. నారాయణ తలుపు తెరవగానే వచ్చినాయన డోర్ స్టాపర్ ను కాలుతో నొక్కి–

"కంటిన్యుటీ దెబ్బ తింటుంది... మూయకండి..'' అంటూ హుకుం జారీ చేసి వెళ్ళిపోయాడు.

ఆయన వెనుకాలే వెళ్లి నారాయణ –

"రంగులవాళ్ళు వచ్చారట..." అని అడగబోతుంటే– 'కట్' అన్న అరుపు వినిపించి ఆగిపోయాడు.

"ఆయనెవరండీ బాబూ... ఫ్రేమ్ లోకి వచ్చాడు?'' అంటూ దర్శకుడు, ఛాయా గ్రాహకుడు అసిస్టెంట్ల వైపు చూస్తూ విసుక్కున్నారు.

"అయ్యా! మీరు బయటి రాకండి!' అంటూ



నారాయణను తోసినట్లు ఇంట్లోకి పంపా డాయన.

అప్పటికే సినిమావాళ్లలో కలిసిపోయిన సురేష్ లోపలికి వెళ్ళమన్నట్లు సైగ చేస్తున్నాడు.

ఏమనలేక నారాయణ ఇంటి వెనుకాల కుర్చీ వేసుకొని కూలబడ్డాడు.

కొంతసేపటికి సినిమా సందడి కాంపౌండ్ లోపల మొదలైంది. అక్కడక్కడా ఉన్న పూల కుండీలను వెనుక గోడవారగా పెడుతున్నారు. వారి వేగిరపాటుకు పాతకుండీలు పగిలి పోతున్నాయి.


"బయట షూటింగ్ అని లోపలి రావడ మేమిటి? కుండీలను చెడగొట్టడమేమిటి!"అని విసుగుపడుతున్న నారాయణకు ఎన్నడూ రాని కోపం పొంగి వస్తోంది.

"మీరు ఉండండి ... అబ్బాయిని పిలుస్తాను" అంటూ ఆమె సురేష్ వైపు చేయి ఊపుతూ రమ్మంది.

దగ్గరికొచ్చిన కొడుకుతో-"బయటే షూటింగ్ అన్నారు...లోపల ఈ గొడవేమిట్రా..." అన్నా రిద్దరు యుగళగీతంలా.

'ఒకటే షాట్ అంటా! హీరోహీరోయిన్ల కిస్సింగ్ షాట్ గోడచాటుగానట... అందుకే లోపలి వచ్చారు!" అని మాట్లాడుతూనే వెళ్ళి పోయాడు.

వాకిట్లో రైలు పట్టాల్లాంటివి వేశారు. దాని మీద కెమెరాను పెట్టి అటు ఇటు తిప్పు తున్నారు. హీరోహీరోయిన్లు తప్ప మిగితా




వారంతా గోడకు ఆవలివైపే ఉన్నారు. ఆ తతంగమంతా చూస్తున్న దంపతులకు అంతా వింతగా ఉంది.

బయట దండెంపై ఆరేసిన దుప్పటిని షూట్ లో వాడుకుంటూ దుప్పటిపైనుండి కెమెరా పాన్ అయి గోడచాటుగా కూచున్న నాయకీ నాయకుల సరస సల్లాపాలు చిత్రించాలని ప్లాన్ చేశారు. షాట్ ఓకే అయింది.

వెంటనే దండెంపై దుప్పటిని మడతపెట్టి పక్కనే ఉన్న రేకుపెట్టెలో వేసుకున్నాడు ఓ అసిస్టెంటు. అది చూసి పరుగున వచ్చిన సులోచన -"మా దుప్పటి అది!!" అంది ఈయ మన్నట్లు.

"కంటిన్యుటీ మేడం...అటువైపు నుండి తీసే షాట్‌కు బ్యాక్‌గ్రౌండ్‌లో దండెంపై ఇదే దుప్పటి కనబడాలి అన్నారు మా డైరెక్టర్‌గారు. షూటింగ్ అయిపోగానే ఇస్తాం..." అంటూ యూనిట్ వైపు పరుగు తీశాడాయన.

తమ ఇంట్లో సినిమా షూటింగ్ జరుగు తున్న సంగతి మిత్రులందరికీ చేరవేశాడు సురేష్.


సినిమా చాన్సు కోసం తంటాలు పడుతున్న వాళ్ళు ఆయన చుట్టూ తిరుగుతున్నారు. కొందరు యూనిట్ సభ్యులకు టిఫిన్లను, స్వీట్లను తెచ్చిస్తున్నారు. స్తోమత ఉన్నవాళ్లు వాహనాలను ఆరేంజ్ చేస్తున్నారు. ప్రసన్నం చేసుకున్నవాళ్లలో ఒకరిద్దరు ఆటో డ్రైవరు గానో, డెలివరీ బాయ్‌గానో కెమెరా ముందు కొస్తున్నారు.

✦ ✦ ✦

పెళ్ళికి ఇంకా పదిహేను రోజులే ఉంది. నారాయణ, సులోచనలు బయటికి వెళ్లి అవ సరమైన పనులు చూసుకుంటున్నారు. రంగు లు వేయడం ఇప్పుడైనా మొదలు పెట్టాలని వారు సురేష్‌తో కచ్చితంగా చెప్పారు.

వారి బాధ చూడలేక సరేనన్నాడు డైరెక్టర్.

మర్నాడు కలర్స్ వేయడానికి వచ్చిన వారిలో ఇద్దరిని లోపలి అనుమతించి డైరెక్టర్ స్వయం గా ఇల్లంతా వారికి చూయించి ఎక్కడ ఏయే రంగు వేయాలో వివరిస్తున్నాడు. వారి వెను కాలే నారాయణ ఇదేం గతిరా నాయన అను కుంటూ తిరిగాడు.



రంగులు ఫైనల్ చేసి డైరెక్టరు షూటింగ్ వైపు వెళ్ళగానే రంగుల పెద్ద నారాయణతో–

"ఆయన చెప్పినట్లు కలర్స్ వేస్తే ఖర్చు మరో ఇరువై వేలు పెరుగుతుంది!" అన్నాడు.

తన బాధ ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాక పెళ్ళికి అందితే చాలు అనుకోని –

"సరే... కానీయండి!" అని చేయి ఊపుతూ కుర్చీలో కూలబడ్డాడు.

రంగులు వేయడం పూర్తయ్యాక చూస్తే హాల్ కోర్టు రూములాగా, ఒక బెడ్ రూము హాస్పిటల్ వార్డ్‌లాగా, మరోటి పోలీస్‌స్టేషన్ లాకప్ గది లాగా తయారయ్యాయి.

ఇంకా పది రోజుల్లో పెళ్లి.

షూటింగ్ ఇంట్లోకి వచ్చింది.

మూడు రోజుల్లో సినిమావాళ్లు తమ పని ముగించుకొని వెళ్లిపోయారు.

మార్పు చేర్పులకు సమయం లేనందువల్ల ఉన్న రీతిలోనే పెళ్లి కానిచ్చారు.

పెళ్ళికి తప్పక వస్తామన్న సినిమావాళ్లు మళ్ళీ కనబడలేదు.

సురేష్ చేసే ఫోన్ కాల్స్‌కు కూడా జవాబు లేదు.

'ఈ సినిమావాళ్ళే ఇంత!' అని చాలా రోజుల తర్వాత మరోసారి అనుకుంది సులోచన.

లవ్ ఆఫ్ వాల్ సినిమా రిలీజయింది. వెండి తెరపై తమ రూపాన్ని చూసుకునేందుకు ఫస్ట్ డే మార్నింగ్‌షోకే సురేష్, అతని మిత్ర బృందం వెళ్లారు. ఎక్కడో లాంగ్‌షాట్‌లో... "అదిగో నేను..ఇదిగో నీవు..." అని అరిచే లోపే బొమ్మ మారిపోతోంది.





మరో వ్యక్తి గుర్తుపట్టే స్థాయిలో ఎవరూ కనబడలేదు. విచిత్రంగా నారాయణ, సులోచనలు మిడ్ షాట్ లో తెరపైకి వచ్చారు.

హీరోహీరోయిన్ల ముద్దుల సీనును విచిత్రంగా చూస్తున్న వాళ్ళ ఎక్స్‌ప్రెషన్స్‌కి హాలంతా నవ్వుల్తో నిండిపోయింది.

అటువైపు నుండి డైరెక్టర్ తెలివిగా తీసిన ట్రాలీషాట్‌లో వీరిని కవర్ చేసిన సంగతి బయట పెట్టలేదు.

నాలుగు నెలలయ్యాక... నారాయణకు ప్రొడ్యూసర్ నుండి ఫోన్ కాల్ వచ్చింది.

ఎత్తగానే– "బాగున్నారా సార్! మా బొమ్మ బాగా ఆడుతోంది...మంచి లాభాలొచ్చాయి... ఇప్పుడు దానికి సీక్వెల్ కూడా తీద్దామనుకుంటున్నాం... మీ గోడ మళ్ళీ మాక్కావాలి... ఈసారి రెంట్ పే చేస్తాం. మీ పిల్లలకు మంచి రోల్స్ ఇస్తాం!" అని అటు వైపు నుండి వినిపించింది.




వెంటనే నారాయణ –"మా గోడా వద్దు! మీ పీడా వద్దు!!" అనేశాడు.

'సార్! అంతా మాట అనకండి...సిన్సియర్‌గా చెబుతున్నా... సినిమావాళ్లెవరూ ప్రిప్లాన్‌గా ఎవరిని ఇబ్బంది పెట్టరు. సినిమా తీయడమంటేనే ఆక్సిడెంట్ అయినవారిని హాస్పిటల్లో చేర్పించినంత హడావుడి... గాయపడ్డవారిని ఒకరు కారులో వేసుకొని వెళ్తారు... ఒకరిద్దరు పని వదిలేసి తోడు వెళ్తారు. ఓ అమ్మ చీర కొంగు చించి గాయాలకు కట్టుకడుతుంది. గాయపడ్డవారు వీరిని ఇలా ఇబ్బంది పెట్టాలని ముందే అనుకుంటారా..సాయపడ్డవాళ్లు ఫలితాన్ని చూస్తారు గాని కష్టాన్ని లెక్కచేస్తారా... ఇదీ అంతే అనుకోండి!!"

'మీ కథలకేం గాని మావల్లకాదు నాయనా!' అంటూ నారాయణ కాల్ కట్ చేశాడు.

రోజులు గడుస్తున్నాకొద్దీ చెప్పాపెట్టకుండా వాళ్ళు ఏ క్షణమైనా మళ్ళీ మీద పడతారేమోననే బెంగ నారాయణను పెరుగుతోంది.


అప్పుడప్పుడు వాళ్ళు వచ్చేసినట్లు కలలు కూడా వస్తున్నాయి.


సినిమావాళ్ళు మరి.

# నెల నెలా నవ్వుల వెన్నెల

**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** అందరూ కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.

## ఈ నెల అంశం- రుచులు
























సరికొత్త రుచులు కావాలంటే
ప్రతినెల ఈ పత్రిక చదవండి!!



అక్కడ మహారుచిగా వుంటాయట.
ఓసారి తింటే ఏం కాదులే!!
రా,రా,రా!!



బొడయ్య హోటల్
పేరుకు తగ్గట్టే ఉండటం మా
హోటల్ ప్రత్యేకత...స్పెషల్
డిష్‌లో అది వచ్చే ఛాన్సే లేదు..
ప్రసిద్ధ


కొత్త రుచులు మరగడం కాదు !
డయాబెటిస్ వచ్చిన దగ్గరనుండీ కోకిలత్త
మావి చిగుళ్ళు మానేసి వేప చిగుళ్ళే తింటోంది !!


నీకు మంచి రుచికరమైన వంటలు కావాలంటే, నాల్గవ వీధి మూడవ ఇల్లు
రాయుడు గారి చికెన్ బిర్యాని సూపర్, రెండవ వీధి మొదటి ఇల్లు రావు గారి
ఉలవ చారు, అలాగే మూడవ ఇల్లు పిళ్ళై గారి సాంబారు అదుర్స్..ఇంకా..


ఏడవ రుచి
కనిపెట్టడానికి...
శాస్త్రవేత్త
పెండేల


ఉప్మా బ్రహ్మాండంగా ఉందా?
మీ మొహం - అది ఉప్మా కాదు -
దద్ధోజనం !!


అనవసర...కాలం వ్యర్థంగా..ఘోర తపస్సు
చేసితివి... ఎంచక్కా మీ ఆవిడ చేసిన
కొత్తరుచుల వంటకం తింటే... మోక్షం
సంప్రాప్తించేది నాయినా..



కథ

# సిని మాలోకం

అభిమన్యు-7019396466

**ఉ**దయం అయిదు గంటలు. మంచు విపరీతంగా కురుస్తుంది. రాంబాబు సైకిల్ తొక్కుతున్నాడు స్పీడుగా. అంత మంచులోనూ రాంబాబుకి చెమటలు పడుతున్నాయ్.

రాంబాబు సైకిల్ పందాలకి వెళ్ళడంలేదు. ఉద్యోగానికి లేట్ అయి పోతుందని గాభరా పడడంలేదు. మరి....! తన అభిమాన హీరో సినిమా మొదటిరోజు మొదటి షో చూడ్డానికి ఆ సైకిల్ తొక్కుడు.

రాంబాబుకి సినిమాలు అంటే చాలా 'ఇష్టం'. ఇష్టం అనే కంటే 'పిచ్చి' అంటే బాగుంటుంది. ఈ హీరో సినిమా, ఆ హీరో సినిమా, ఈ హీరోయిన్ సినిమా, ఆ హీరోయిన్ సినిమా అనే భేదాలు లేవు. అందరి సినిమాలు చూస్తాడు. అన్ని సినిమాలూ చూస్తాడు. చూసిన సినిమాలే మరలా మరలా చూస్తాడు. అందులో నటించేవారిని అనుకరిస్తాడు.

రాంబాబుకి సినిమా జ్ఞానం మెండుగా ఉంది. ఏ హీరో సినిమా ఏయే సెంటర్‌లో ఎన్ని రోజులు ఆడింది... ఏ హీరో సినిమాలు ఎన్ని 'హిట్' అయ్యాయి...ఎన్ని 'ఫట్' అయ్యాయి...అలాగే హీరోయిన్స్‌వి కూడా. టక....టకా....మని చెప్పేయగలడు.

రాంబాబుకి చదువు అబ్బలేదు. టెంత్ క్లాస్ రెండు సంవత్సరాలు, ఇంటర్ నాలుగు సంవత్సరాలు చదివాడు. అత్తెసరు మార్కులతో డిగ్రీ పాసయ్యాడు. ఉద్యోగం, సద్యోగం లేకుండా తిరుగుతున్నాడు.

రాంబాబు చూడ్డానికి బాగుంటాడు. "నీకు సినిమాల గురించి బాగా తెలుసు కదా.....సినిమాల్లోకి ట్రై చేయకూడదా...." అని స్నేహితులు, తెలిసినవాళ్ళు ఎక్కించేసరికి రాంబాబు గుండెలనిండా గాలి పీల్చుకుని 'నిజమే కదా.....!' అని అనుకున్నాడు.

ఎక్కడ సినిమా షూటింగులు జరిగితే అక్కడ రాంబాబు హాజరు. సినిమా వాళ్ళ చుట్టూ తిరగడం, వేషాలు అడగడం. అయినా ఎంత ప్రయత్నించినా రాంబాబు శ్రమ ఫలించేది కాదు. అయినా రాంబాబు నిరాశ చెందలేదు, అడుగు వెనక్కి వేయలేదు. ప్రయత్నం మానలేదు.

"సినిమా అన్నది సముద్రం లాంటిది. నీలాంటి సాదాసీదా వాళ్ళకి అవకాశాలు రావు. ఇవ్వరు. నీలాంటివాళ్ళు వందలకొద్దీ ఉన్నారు. ఇండస్ట్రీలో బంధువులైనా ఉండాలి.....లేదంటే బాగా తెలిసినవారైనా ఉండాలి." అని రాంబాబుకి క్లాస్ తీసుకున్నాడు ఓ పెద్దాయన.

"సినిమా...సినిమా..." అంటూ గాలికి తిరుగుతున్న రాంబాబుకి పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నారు తల్లిదండ్రులు. పెళ్ళి చేస్తే గాని తిరుగుళ్ళు ఆగవని గ్రహించారు. అదే విషయం రాంబాబుకి చెప్పారు.

రాంబాబుకి మేనమామ కూతురు సుందరి ఉంది. వారిద్దరికీ పెళ్లి చేయాలని పెద్దలు తలచారు. మొదట్లో రాంబాబు సుముఖంగానే ఉన్నాడు. అయితే సినిమాల్లో నటించాలనే కోరిక అనే పిచ్చి ఎక్కువ కావడంతో ఇప్పుడు సుందరిని చేసుకోనంటున్నాడు. "పెళ్ళంటూ చేసు కుంటే 'సినిమా స్టార్' ని చేసుకుంటాను." అని డిక్లేర్ చేసాడు రాంబాబు.

అందరూ తలలు పట్టుకున్నారు. ఈ తల మాసిన వెధవకి చదువు లేదు...సరైన ఉద్యోగం లేదు...ఈ ముఖానికి సినిమాస్టార్ కావల్సొచ్చిందా! రాంబాబు ఎంతమంది ఎన్ని విధాలుగా చెప్పినా వినలేదు. సుందరికి రాంబాబు అంటే చాలా ఇష్టం. ఆ విషయం రాంబాబుకి తెలుసు.


✦ ✦ ✦

రాంబాబు ప్రయత్నాలు మానలేదు. ఆ ప్రయత్నంలో రాంబాబుకి చిన్న ఆశాదీపం ఎదురైంది. ఆ ఆశాదీపం సినీనటి మంజుల. మంజుల మొదట్లో చిన్న చిన్న పాత్రలు వేసింది. ఇప్పుడు ఫర్వాలేదు. నిడివి పెద్దగా ఉన్న పాత్రలు వస్తున్నాయి.

మంజులకి ఎక్కడ షూటింగ్‌లు ఉంటే అక్కడికి రాంబాబు తయారు. మంజుల సిఫారసు వలన రాంబాబుకి 'గుంపులో గోవిందుడు' లాంటి పాత్రలు వచ్చాయి. రాను రాను మంచి పాత్రలు వచ్చే అవకాశం ఉందనే ఆశతో ఉన్నాడు.

మంజులకి సంపంగి అనే చెల్లెలు ఉంది. అమ్మాయి కూడా బాగానే ఉంటుంది. సంపంగి రాంబాబుకి దగ్గరగా మసలుతోంది.

"రాంబాబు... రాంబాబు..." అని తాకుతూ



తిరుగుతూంటుంది. అది రాంబాబుకి ఇష్టం లేదు. మంజుల ముఖం చూసి ఊరుకుంటున్నాడు.

ఎంత ప్రయత్నించినా చిన్నా చితకా వేషాలు తప్ప గుర్తింపు తెచ్చే వేషాలు రావడం లేదు. రాంబాబు డీలా పడిపోయాడు.

రోజులు నిరాశగా జరుగుతున్నాయి. రాంబాబు చకోరపక్షిలా ఎదురుచూస్తున్నాడు అవకాశాల కోసం. ఆ సమయంలో మంజుల ఒక ప్రపోజల్ తెచ్చింది. అదేంటంటే...."తన చెల్లెలు సంపంగిని పెళ్లి చేసుకుంటే నిన్ను హీరోగా పెట్టి సినిమా చేయించే బాధ్యత నాది." అని.

రాంబాబు డైలమాలో పడ్డాడు. సంపంగి కన్నా సుందరి బాగుంటుంది. దూరంలో నుండి చూస్తే సంపంగి సుందరిలా అగుపిస్తుంది. రెండు మూడుసార్లు రాంబాబు భ్రమ చెందాడు.

సుందరిని కాదని రాంబాబు సంపంగిని చేసుకోవడానికి తలకాయ ఊపాడు. తను హీరోగా నటించబోయే సినిమా 'హిట్' అయితే మరిన్ని సినిమాలు వస్తాయి. 'ఫట్' అయితే ఒకటి, అర సినిమాలు వస్తాయి. ఇలా లైఫ్ అంతా సినీఫీల్డ్‌లో ఉండవచ్చని ప్లాన్ వేసాడు. సినీలాజిక్ బాగానే వంటబట్టింది రాంబాబుకి.

ఈ విషయం తెలిసి సుందరికి కోపం వచ్చింది.

✦ ✦ ✦




ఆ రోజు రాంబాబు పెళ్లి. పెళ్లికి పెద్ద యాక్టర్లు రాలేదు. కాదు కాదు షూటింగుల వలన రాలేకపోయారు. అయినా మంజుల ముఖం చూసి చిన్ని చిన్ని నటులు వచ్చారు. మొత్తానికి అక్కడ సినీసందడి చోటు చేసుకున్నది.

పెళ్లిపీటలు మీద రాంబాబు తెల్లనివస్త్రాలు, నెత్తిమీద పూలటోపితో ఆనందంగా కూర్చున్నాడు. టోపీకి మల్లెపూల దండలు కట్టారు. ఆ దండల వలన అవతలివారు ఎవ్వరూ కనిపించడంలేదు.

భాజాభజంత్రీల హడావిడిలో రాంబాబు వధువు మెడలో తాళి కట్టాడు.

పీటలమీద కార్యక్రమాలు అయ్యాక 'అరుంధతి' నక్షత్రాన్ని చూపించడానికి వధూవరుల్ని తీసుకు వెళ్లారు పురోహితులవారు.

"అదుగో చూడండి. తళ తళమని మెరిసిపోతున్న అరుంధతి నక్షత్రం. ఆ దేవిని కనులారా చూసి, నమస్కరించుకోండి. మీ వైవాహిక జీవితం ఒడిదుడుకులు లేకుండా సాగిపోతుంది." పురోహితులవారు తల పైకెత్తి కుడి చెయ్యి చూపుడు వేలుతో ఆకాశం వైపు చూసాడు.

రాంబాబు ఆతృతగా ఉన్నాడేమో....అరుంధతి నక్షత్రాన్ని చూసాడో! లేదో! 'చూసానని' తల వూపి పెండ్లి కుమార్తె కాదు... కాదు....తన భార్య మేలి ముసుగు తొలగించి చూసాడు.

అంతే కెవ్వుమని కేక వేసాడు. కరెంట్ షాక్ తగిలిన కాకిలా విలవిల లాడిపోయాడు.

ఆ మేలిముసుగులో ఉన్నది సుందరి.

మంజుల, సుందరి ఆడిన ఈ నాటకం ఎప్పటికీ రాంబాబుకి తెలిసే అవకాశం లేదు. మీరూ చెప్పకండేం!



కథ

# అసలు సంగతి

రంగనాథ్ సుదర్శనం
9866265630

**మ**రో వారం రోజుల్లో ముఖ్యమంత్రి గారి బహిరంగ సభను విజయవంతం చేయడమే అజెండాగా, పార్టీ ముఖ్య నాయకుల సమావేశం వాడి వేడిగా జరుగుతోంది.

సభా స్థలం, జండాలు, తోరణాలతో నగర అలంకరణ, నగరంలో కటౌట్ల ఏర్పాట్లు, సభా స్థలిలో లైటింగ్ ఏర్పాట్లు, మొదలగు విషయాల మీద అందరు తమతమ అభిప్రాయాలు చెప్పాక, ఎమ్మెల్యేగారు మాట్లాడటం మొదలు పెట్టారు.

"ఇదిగో చూడండయ్యా!! పోయినసారి మన దగ్గర జరిగిన ముఖ్యమంత్రి గారి సభ అట్టర్‌ప్లాప్ అయ్యింది. ముఖ్యమంత్రి గారు సభనుద్దేశించి మాట్లాడుతుండగానే జనాలు సభా స్థలి నుండి వెళ్ళిపోవటంతో ముఖ్యమంత్రి గారు మధ్యలోనే ప్రసంగాన్ని ముగించి వెళ్ళిపోయారు. దానివల్ల సిఎం గారి ముందు నా తల తీసినట్టై పరువుపోయిందయ్యా! మళ్లీ ఈసారి కూడా అలాగే జరిగితే...ఈ సారి పోయేది నా పరువు కాదు...నా పదవి! ఈ విషయం దృష్టిలో పెట్టుకొని, పోయిన సారిలా కాకుండా ఈసారి పట్టుదలతో పనిచేయండి, బస్సులు పెట్టండి, భోజనం, మందు ఏర్పాట్లతో పాటు, తలకో రెండువందల రూపాయలు ఇవ్వండి, ఇంకా ఏం కావాలో అది చేయండయ్యా!! కానీ సభ పూర్తి అయ్యేంత వరకు ఒక్కరూ కూడా సభను వదిలి వెళ్లకుండా చూడాలి. ఈ సభను చూసి ముఖ్యమంత్రి గారు ఆశ్చర్యపోవాలి, ఎంచేస్తారో ఇక మీ ఇష్టం, కానీ తేడా వచ్చిందో ఇక జన్మలో మీ ముఖం చూడను!" అని కరాఖండిగా చెప్పాడు ఎమ్మెల్యే.

సమావేశం పిన్‌డ్రాప్ సైలెంట్‌గా మారింది. అందరి ముఖాలు విచారంతో వాడిపోయాయి. అందరి మనసులో ఏదో చెప్పాలనే తపన ఉంది కానీ ధైర్యం చేసి ఎవ్వరూ నోరు విప్పి చెప్పలేక పోతున్నారు! అందరూ అనుకున్నది ఒక్కటే, సభకు జనాన్ని తీసుకు రావొచ్చు, కానీ సభ పూర్తి అయ్యేంతవరకు కూర్చో బెట్టడం మాత్రం మన చేతిలో లేనిది. ఈ రోజుల్లో అది ఒకరకంగా అంత అషామాషి విషయం కాదు... ఒకవేళ ఆట, పాట, గాన భజాన ఏవి ఏర్పాటుచేసినా జనం ఉంటారన్న గ్యారెంటీ లేదు. ఈ నిజం చెపుదామని అందరికీ మనసులో ఉన్నా, ఎమ్మెల్యే గారి కోపానికి భయపడి ఒక్కరూ నోరు విప్పలేదు.

ధైర్యం చేసి ఎమ్మెల్యే గారి కొడుకు పృథ్వీ మైక్ తీసుకున్నాడు.


"మనం ఎన్ని చేసినా జనం ఉండటం కష్టమే, ఏదో సామెత అంటారే! గుర్రాన్ని నీళ్ళ దగ్గరికి తీసుకపోవచ్చు...కానీ దానితో నీళ్లు తాపించ లేము అని, అలాగే జనాన్ని సభకు తీసుకురావచ్చు కానీ... వాళ్ళను కదలకుండా సభ పూర్తి అయ్యేవరకు వుంచడం మనవల్ల అయ్యే పని మాత్రం కాదు."

"కానీ... ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఇది అసాధ్యం మాత్రం కాదు! అంటూ వివరంగా చెపుతున్నాడు...అంతా నిశ్శబ్దం! ఇంకా ఏం చెపుతాడోనని అందరు నోరెళ్ళబెట్టి ఆశ్చర్యంగా ఆసక్తిగా వింటున్నారు.

ఎమ్మెల్యే గారు కూడా టాపిక ఇంటరెస్ట్‌గా ఉండటంతో వుత్సహంగా వింటున్నారు.

పృథ్వీ చెప్పటం పూర్తి కాగానే, కరతాళ ధ్వనులతో సమావేశం మారుమ్రోగింది.

"కానీ... అంటూ కొనసాగించాడు పృథ్వీ. నేను చెప్పిన పని అంతా సులువైనది కాదు, కానీ అసాధ్యం మాత్రం కాదు, కొంచం కష్టమైనా నేను చెప్పినట్లు చేస్తే, ముఖ్యమంత్రి గారి సభను నూటికి నూరుపాళ్లు విజయవంతం చేయవచ్చు" అంటూ ముగించాడు.




"ఖర్చుకు భయపడకండి, ఎంతైనా పర్వాలేదు, పృథ్వీ చెప్పింది బాగుంది అలాగే కానివ్వండి." అంటూ ఉత్సాహ పరచి, బరువు బాధ్యతలను కూడా పృథ్వీ మీదనే పెట్టి, ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నాడు ఎమ్మెల్యే.

అనుకున్నట్లుగానే ముఖ్యమంత్రి గారి సభ జరిగింది. జనం కిక్కిరిసి పోయారు... సభాస్థలి నిండిపోయింది. ముఖ్యంగా మూడొంతులమంది మహిళలే ఉన్నారు.

ఎమ్మెల్యే ముఖం విప్పారినా తెలియని భయం మాత్రం వెంటాడుతూనే ఉంది. ఏర్పాట్లన్నీ సవ్యంగానే చేసినా, ఈ జనం ఇలాగే ఉంటారా!... పోయినసారికిమల్లే మధ్యలోనే వెళ్ళిపోతారా?!

అన్న సంశయం మనసులోకి రాగానే గుండె గుభేలు మంది. అయినా ధైర్యాన్ని చిక్కబట్టు కొని... పెదాలను మాటి మాటికి నాలుకతో తడుపుకుంటూ హైరానా పడుతున్నాడు.

ముఖ్యమంత్రి గారి ప్రసంగం కొనసాగుతూ ఉంటే, ఆశ్చర్యంగా బైటినుండి జనం తండోప తండాలుగా సభాస్థలికి బారులు తీరారు. ఆశించిన స్థాయి కన్నా అధికంగా జనం రావ టంతో సభ విజయవంతం అయ్యింది.

అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే ఆనందానికి హద్దేలేక పోయింది.


జనాలను చూసి ముఖ్యమంత్రి గారు రెచ్చిపోయి ప్రసంగించారు. ఎమ్మెల్యే మీద ప్రశంసల జడివాన కురిసింది.

సభ ముగిసాక, ఎమ్మెల్యే గారిని ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా అభినందించారు.

“ఇటీవల కాలంలో ఇంత గొప్పగా జరిగిన సభ ఇదేనని ప్రశంసించి, అసలు జనం కదలకుండా వుండటానికి ఏంచేశారు?” అని ఎమ్మెల్యే ను ఆసక్తిగా అడిగారు సీఎం గారు.

“అయ్యా!! ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో జనం ‘ఆరిపోని దీపం’ అనే తెలుగు డైలీ సీరియల్‌ను విపరీతంగా చూస్తున్నారు సార్! ఆ సీరియల్ చూసాకే ఇంట్లో వంటలు, భోజనాలు, వగైరాలు చేస్తున్నారు సార్! అంత క్రేజుంది సార్ దానికి!! ఈ మధ్య ఆ సీరియల్ వచ్చే టైంలో పవర్ కట్ చేస్తున్నారని, ఆడ వాళ్ళంతా పెద్ద ధర్నా చేసి వినతి పత్రాలు ఇచ్చారు! ఒక్క మాటలో చెప్పాలంటే పెళ్లి ముహూర్తాలు కూడా ఆ సీరియల్ టైం చూసు కుని మరీ పెడుతున్నారు సార్! అందుకే ఆ సీరియల్ స్పాన్సర్స్‌తో మాట్లాడి వాళ్లకు భారీ ఆఫర్ ఇచ్చి, మీ ప్రసంగానికి ముందు ఆ రోజు సీరియల్ ఎపిసోడ్, మీ ప్రసంగం ముగి సాక మరునాట సీరియల్ ఎపిసోడ్‌ను పెద్ద తెర మీద ప్రత్యేకంగా చూపిస్తామని బాగా ప్రచారం చేసాము సార్! అలాగే సభ ముగిశాక ఇంటికి వెళ్ళేటప్పుడు, ఆడవాళ్ళు మళ్లీ ఇంటికి వెళ్లి చేతులు కాల్చుకోకుండా ఉండేందుకు, అందరికీ ఉచితంగా రెండు రకాల వెజ్, నాన్ వెజ్ కర్రీస్ పార్సిల్‌గా ఇస్తామని చెప్పి అందిం చాము సార్! అలాగే వచ్చిన మహిళలందరికీ మగ్గం వర్క్ డిజైనరీ జాకెట్ పీసులు అందిస్తా మని చెప్పాము సార్!... అందుకే సార్ ఆడాళ్ళు మన సభకు విపరీతంగా వచ్చారు. అదే సార్ మన విజయ రహస్యం” అన్నాడు ఎమ్మెల్యే గర్వంగా.

ఆర్నీ... దుంపతెగ భలే చేసావయ్యా!! ఈ సారి ఎక్కడ సభలు జరిగినా ఇదే ఫార్ములా ఉపయోగిద్దామయ్యా!! వీలైతే ఆ సీరియల్ లో మెయిన్ క్యారెక్టర్ వాళ్ళను కూడా సభకు పిలిపిద్దాం అంటూ ఎమ్మెల్యేను అభినందించి, నీకు ఈసారి జరగబోయే ఎన్నికల ప్రచార బాధ్యతలను అప్పగిస్తున్నానయ్యా! అలాగే వచ్చే



ప్రభుత్వంలో నువ్వే మన ప్రభుత్వంలో ప్రచార శాఖ మంత్రివి అని అభినందించారు సీఎం.


మొత్తానికి, ఒక సీరియల్ తన జాతకాన్నే మార్చిందని సంతోషించిన ఎమ్మెల్యే... ఇక నుండి తన నియోజక వర్గ ప్రజలందరికీ ఉచితంగా కేబుల్ సౌకర్యం అందించి, జనాలు మరిన్ని సీరియళ్లు చూసేలా ప్రోత్సహించాలని నిర్ణయించు కున్నాడు. అలాగే ప్రస్తుతానికి రాజకీయాలు పక్కన పెట్టించి, తనకొడుకును బుల్లితెరకు పరి చయం చేసి, సీరియల్స్‌లో మంచి పేరొ చ్చాకా, డైరెక్ట్‌గా వాడిని ముఖ్యమంత్రి రేసులో దించొచ్చని మురిసిపోయాడు ఎమ్మెల్యే మీసం మెలేస్తూ...


మనస్సులో జై తెలుగు సీరియల్, జై జై బుల్లితెర అనుకున్నాడు.

# మూగ మనసులు


రఘు









వనజశ్రీ





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P




With Jaquar Taps



Best Cartoon of the Month




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam April 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC

THE WEEK - NIELSEN SURVEY 2014
7th Best Hospital in India
ORTHOPAEDICS HOSPITALS

# SUNSHINE HOSPITALS

Dr. Gurava Reddy & Associates



We are the largest **JOINT** family and are heads (and knees, hips & spine) above the rest

SUNSHINE BONE & JOINT INSTITUTE

## SUNSHINE HEART INSTITUTE

Our Expert **CARDIOLOGY** & CT Surgery Team

24hr HEART CARE



### Honours in Joint Replacement Surgery

- **Highest** number of Joint Replacements per year in South India
- **Second** Highest Number of Joint Replacements Per Year in ASIA
- **10,000** Joint Replacements at Sunshine in 4 Years
- **20,000** Joint Replacements by Dr. A.V. Gurava Reddy

### Infrastructure Highlights

- 350-bed facility.
- Multi-super specialty hospital.
- Entire floor dedicated to Critical Care
- 14 modular Operating Theaters with laminar airflow.
- Exclusive floor for trauma suite - 25 ER beds, X-ray units, multi-slice CT scan & 1.5 Tesla MRI scan, Cathlab, 2 operative rooms and 10-bed trauma ICU emergency with separate entry for ambulance round-the-clock.

### Multi-Super Specialty Services :

Orthopaedics | Joint Replacements | Cardiology | Cardiothoracic Surgery | Critical Care & Pain Management | Anaesthesiology | Electrophysiology | Emergency & Trauma | Minimal Access Surgery | Neurology | Neurosurgery | Oncology | Medical Oncology | Surgical Oncology | Nephrology | Pulmonology | Internal Medicine | General Surgery | Vascular Surgery | Spine Surgery | Obstetrics & Gynaecology | Paediatrics | Paediatric Surgery | Bariatric Surgery | Plastic & Cosmetic Surgery | Urology | Endocrinology & Diabetology | Gastroenterology | Surgical Gastroenterology | Rheumatology | Ophthalmology | ENT | Dental | Dermatology | Dialysis | Physiotherapy | Psychiatry | Dietetics & Nutrition | Bio-chemistry | Clinical Pathology | Micro-biology | Hepatology | Haematology | Radiology | CT Scan | MRI | Cath Lab | Blood Bank & Transfusion

**SUNSHINE HOSPITALS**

PG Road, Paradise, Sec-bad 03, Telangana, India
T: **44 55 00 00 / 43 44 45 46** F: 27 89 00 91
E: info@sunshinehospitals.com
F: facebook.com/sunshinehospitals
**8008 108 108**

**SUNSHINE HEART INSTITUTE**

PG Road, Paradise, Sec-bad 03, Telangana, India
T: **43 44 45 55** F: 27 84 32 85
E: info@sunshineheartinstitute.com
F: facebook.com/sunshineheartinstitute
**8008 102 102**

**SUNSHINE HOSPITALS BHUBANESWAR**

Spreading smiles in Odisha

Laxmi Sagar Square, Cuttak-Puri Road
Bhubaneswar, Odisha

**www.sunshinehospitals.com**